జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధాని మోడీకి కరచాలనం చేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# ‘మత్తు’లో తిరుపతి చిత్తు!

మహానాడు ఫోకస్

- తిరుపతి ‘మత్తు’ వదలించే డిక్లరేషన్‌కు తిరునామాలు?
- తిరుపతిలో వైన్‌షాపులు, బార్ రెస్టారెంట్లు
- తిరుమలపైకి మద్యం వెళ్లేదీ తిరుపతి నుంచే
- తిరుమలలో లెక్కలేనన్ని సార్లు పట్టుపడ్డ మద్యం, మాంసం
- గంజాయికి అడ్డాగా మారిన తిరుపతి
- వైసీపీ హయాంలో బస్సులపై దాడిన గంజాయి ముఠాలు
- ఎర్రచందనం స్మగ్లింగ్ బేర‘సారాల’కూ అదే అడ్డా
- తిరుమల తిరుపతి ఒకటేనంటున్న టీడీపీ
- తిరుమలలో టీడీపీ అనుబంధ ఆలయాలు బోలెడు
- మరి తిరుమతిని మద్యరహిత నగరంగా ఎందుకు ప్రకటించరు?
- ఆదాయం ముఖ్యమా? ఆధ్మాత్మికత ముఖ్యమా?
- పీఠాధిపతులు, మఠాధిపతులు మాట్లాడరేం?
- సనాతన ధర్మ ప్రచారకుడు పవన్‌కు పట్టదా?
- కాషాయ పార్టీకి మద్యరహిత నగర ఆలోచన లేదా?
- ఎన్ని సదస్సులు పెట్టినా ‘తిరుపతిలో మద్యనిషేధం’పై డిక్లరేషన్ ఏదీ?

(మార్తి సుబ్రహ్మణ్యం)

తిరుపతి- తిరుమల. అది ప్రపంచంలోని కోట్లాదిమంది వెంకన్న భక్తులకు ఇష్టమైన ఆధ్మాత్మిక ప్రదేశం. పేరుకు రెండూ వేర్వేరయినా, భక్తుల దృష్టిలో రెండూ పవిత్రమైన క్షేత్రాలే. ఎందుకంటే టీటీడీ అనుబంధ దేవాలయాలు, టీడీపీ పరిపాలనా కార్యాలయం కూడా, కొండ కింద ఉన్న తిరుపతిలోనే ఉంటాయి కాబట్టి! అందుకే.. అదే తిరుపతి వేదికగా మఠాధిపతులు, పీఠాధిపతులు ఆధ్మాత్మిక సదస్సులు నిర్వహిస్తుంటారు. చివరకు జాతీయ స్థాయిలో పోలీసు శాఖ సహా, ఏ శాఖ సదస్సయినా అక్కడే నిర్వహిస్తారు. అప్పటి ప్రపంచ తెలుగు మహాసభల నుంచి.. ఇప్పటి అంతర్జాతీయ దేవాలయాల సదస్సు వరకూ తిరుపతిలోనే జరిపారు. ఆయా సదస్సులకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులంతా, తర్వాత కొండపైకి వెళ్లి దర్శనం చేసుకుని వెళతారు. అంతా బాగానే ఉంది.

కానీ.. తిరుపతిని మద్య-మాంసరహిత నగరంగా ప్రకటించాలన్న డిక్లరేషన్‌పై ఏ ఒక్క సంస్థ.. ఏ ఒక్క ప్రముఖుడు.. ఏ ఒక్క పాలకుడూ ఇప్పటివరకూ పెదవి విప్పిన దాఖలాలు లేవు. వారంటే సరే.. చివరాఖరకు భక్తులకు అనుగ్రహ భాషణం చేసే పీఠాధిపతులు, మఠాధిపతులు కూడా దీనిపై ధర్మాగ్రహం వ్యక్తం చేసిన దాఖలాలు లేవు. తిరుపతిని మద్య-మాంస రహిత నగరంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. తిరుపతి ఇప్పుడు మందు-మాంసమే కాదు. గంజాయి, ఎర్ర చందనం స్మగ్లర్లకు అడ్డా కాబట్టి!

ఆధ్మాత్మిక నగరమైన తిరుపతిని మద్య-మాంస రహిత నగరంగా మార్చాలన్న ధ్యాస పాలకులకు లేదా? కొండ కింద టీటీడీ ఆలయాలు కొలువుదీరిన నగరాన్ని, మద్య-మాంస రహిత నగరంగా ప్రకటిస్తే సర్కారు ఆదాయం పోతుందా? అందుకే ఆ దిశగా అడుగులు వేయడం లేదా? పాలకులకు ఆధ్మాత్మిక భావన ముఖ్యమా? ఆదాయం ముఖ్యమా? ఇదీ భక్తజనకోటి సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు.

రోజూ వేలాదిమంది భక్తులు తరలివచ్చే తిరుపతిలో.. ఇప్పుడు కేవలం 280 వైన్‌షాపులు, ఒక 50 బార్ అండ్ రెస్టారెంట్లు మాత్రమే ఉన్నాయి. ఇక త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల నుంచి.. సాధారణ ఓయో లాడ్జిల్లో కూడా, మద్యం-మాంసం విరివిగా అందుబాటులో ఉంటాయి. మాంసం షాపులకయితే లెక్కేలేదు. ఇక వీటికి గంజాయి అదనపు సౌకర్యం! యూనివర్శిటీలు, కాలేజీల్లో దొరికే గంజాయి సేవల గురించి, ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అక్కడితో తిరుపతి ముచ్చట అయిపోలేదు. ఎర్రచందనం అమ్మకం-కొనుగోలుదార్లకు అదో అడ్డా. ఇన్ని సుగుణాలు ఉన్న తిరుపతి.. మద్య-మాంస-గంజాయి-ఎర్రచందన స్మగ్లర్ల మధ్య వర్ధిల్లుతున్నప్పటికీ, దానిని మద్య-మాంసరహిత నగరంగా మార్చాలన్న స్పృహ, ఇప్పటివరకూ ఏ పాలకులకూ రాకపోవడమే విచిత్రం. చివరాఖరకు హిందూమతంపై పేటెంట్ ఉందనుకునే బీజేపీ సైతం ఆ డిమాండ్ చేయదు. ఇప్పుడు కూటమిలో ఆ పార్టీ ఒక భాగస్వామి కూడా!

అదొక్కటే కాదు. కొత్తగా సనాతన ధర్మ ప్రచారకుడి అవతారమెత్తిన జనసేన దళపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా, తిరుపతిని మద్య-మాంస రహిత నగరంగా మార్చే ప్రయత్నం చేయకపోవమే వింత. గత ఎనిమిది నెలల కాలంలో పవన్ ధర్మాగ్రహంతోనే చాలా పనులు వేగంగా జరుగుతున్నాయి. మరి సనాతన ధర్మానికి కొత్తగా ఆచార్యత్వం స్వీకరించిన పవన్ స్వామి, ఆ దిశగా సర్కారుపై ఎందుకు ఒత్తిడి చేయరు? తాజాగా తిరుపతి వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సు కూడా ఆ దిశగా డిక్లరేషన్ చేయకపోవడం వింతలో వింత! ఆ మూడురోజుల సదస్సులో.. హిందుత్వ వాసనలు పరిళమించి, పరిఢవిల్లడం వరకూ బాగానే ఉన్నప్పటికీ, తిరుపతిని మద్య-మాంస రహిత నగరంగా మార్చాలన్న డిక్లరేషన్ ముచ్చటనే వినిపించకపోవడం హాశ్చర్యమన్నది భక్తకోటి ఉవాచ.

నిజానికి తిరుపతిని మద్య-మాంసరహిత నగరంగా మార్చాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. గతంలో ఇదే డిమాండ్‌పై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టీడీపీ హయాంలో ఆమరణ నిరాహార దీక్ష కూడా చేశారు. అప్పటి ప్రభుత్వం ఆయన దీక్ష భగ్నం చేసింది. తర్వాత అదే భూమన.. టీటీడీ ట్చై ర్మన్, ఎమ్మెల్యే అయినప్పటికీ తన డిమాండ్‌ను తన ప్రభుత్వంపై ఒత్తిడి చేసి, అమలు చేయించలేకపోయారు. ఆయన తనయుడు కూడా, తిరుపతిని మద్యరహిత నగరంగా మార్చాలని కోర్టులో కేసు కూడా వేశారు.

గత కొన్నేళ్ల నుంచి తిరుపతి నగరంలో గంజాయి వ్యాపారం విశృంఖలంగా జరుగుతోంది.

మిగతా.. 2లో




# మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా

- రైతులను ఆదుకుంటాం
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే ధర పతనం
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించాం
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్రసాయం కోరాం
- వృధాగా సముద్రంలోకి పోయే నీటినే మేం ఉపయోగించుకుంటున్నాం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఏపీ సీఎం

న్యూఢిల్లీ,మహానాడు:

మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర పతనంపై కేంద్రంతో మాట్లాడాం. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రేట్లు పడిపోయాయి. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చింద న్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లాం.

కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించాం. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్షిస్తారు’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

## రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం

ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నులు మిర్చి సేకరించాల్సి ఉంది...ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చింది. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ యేడాది రాష్ట్రంలో మిర్చి సాగైంది.




ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం.

దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు.

మిగతా.. 2లో




# ఏపీ కృష్ణా నీళ్ల అక్రమ తరలింపు

- ఏపీ ఇప్పటికే 657 టిఎంసీలు వాడింది
- ఏపీకి మిగిలిన హక్కు కేవలం 9 టీఎంసీలే
- తెలంగాణ వాడుకున్నది 220 టీఎంసీ మాత్రమే
- ఇంకా తెలంగాణకు 123 టీఎంసీలు రావాలి
- ఏపీ నుంచి తెచ్చుకున్న మీ అడ్వైజర్ ఏం చేస్తున్నడు?
- నిర్లక్ష్యంతో మొద్దు నిద్ర నటిస్తున్న కాంగ్రెస్
- కేఆర్ఎంబీ ఆఫీసు ముందు ధర్నా చేద్దాం పదండి
- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నరు.. ఎందుకు ఎత్తుక తిననా? మొత్తుకు సావనా?
- కేంద్ర ప్రభుత్వాన్ని అడగవు.. చంద్రబాబును అడగవు
- చంద్రబాబును అడిగే ధైర్యం లేదు
- కేంద్రంను అడిగే దమ్ము లేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ రాష్ట్ర సాగు నీరు, తాగు నీరు ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. వేసవిలో తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంతటి నష్టం జరుగుతుందో ఇవాళ కళ్ల ముందు కనబడుతున్నది.

సాగర్ కుడి కాల్వ నుంచి ఏపీ ప్రభుత్వం రోజు 10వేల క్యూసెక్కుల నీళ్లు తరలించుకుపోతుంటే, తెలంగాణ ప్రభుత్వం చేవచచ్చి, చేష్టలుడిగి చేతులు కట్టుకొని చూస్తున్నారు. నీళ్ల మంత్రి నీళ్లు నములుతున్నడు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ భూభాగానికి నీళ్లు మళ్లించిన ప్రభుత్వం బీఆర్ఎస్ అయితే, చేతగాక నీళ్లు నములుతున్న ప్రభుత్వం ఇవ్వాళ కాంగ్రెస్.

మూడు నెలలుగా నాగార్జునసాగర్

మిగతా.. 2లో



03

పాఠశాల విద్యాశాఖకు ఒకటే డ్యాష్ బోర్డ్



03

విజయవాడలో సంగీత విభావరికి ఎలా భద్రత కల్పించారు?




03

ఒక నీచుడికి మరో నీచుడి పరామర్శనా?





04

విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు



03

22ఏలో ఉన్న భూమిని కబ్జా చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



05

మాట నిలబెట్టుకున్న లోకేష్



# నిరుపేద యువకుడికి రేవంత్ ఉచిత చార్జింగ్ వాహనం

హైదరాబాద్, మహానాడు:

కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేకపోతున్న నిరుపేద యువకుడు రాకేష్ గురించి తెలుసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలించిపోయారు. తక్షణమే రాకేష్‌కు కావాల్సిన వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉచితంగా వైద్యం అందించడం తో పాటు రాకేష్ కోసం ఛార్జింగ్ వాహనాన్ని కూడా అందించాలని ముఖ్యమంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు రాకేష్ కుటుంబీకులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం తరఫున హామీ ఇచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన గూళ్ల రాకేష్ చాలా కాలం సూడో మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే కండరాల వ్యాధితో

మిగతా.. 2లో

## కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు,

# ఫార్ములా ఈ రేస్ కేసులేమైనయ్?

- ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్
- ఢిల్లీకి పోయి కాంప్రమైజ్ అయిన మాట నిజం కాదా?
- కేంద్ర బడ్జెట్‌లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించాం
- గత ఏడాదితో పోలిస్తే 10 శాతం నిధులు పెంచినం
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్
- 3.95 కోట్ల ఆధార్ కార్డులుంటే... జనాభా 3.7 కోట్లు ఎట్లా ఉంటారు?
- మెర్క్యురీ హెూటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, మహానాడు:

కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోదులు కాంగ్రెస్ నేతలు. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల




వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా? తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్ధం.

ప్రధాని హెూదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదు. ట్యాక్స్ డివల్యూషన్ రూపంలో 29 వేల 899 కోట్ల రూపాయలు కేటాయించినం. గత ఏడాదితో పోలిస్తే 10 శాతం నిధులు పెంచినం. గ్రాంట్ల రూపంలో 21 వేల 75 కోట్లు కేటాయించినం. రైల్వేల అభివృద్ధికి 5 వేల 336 కోట్లు కేటాయించినం.

మిగతా.. 9లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ॥





# మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా

మొదటి పేజీ తరువాయి..

ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడం ముఖ్య ఉద్దేశం. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటా. ఇప్పటికే కేంద్రానికి 3 సార్లు లేఖలు రాశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారు. మా ప్రధాన ఉద్దేశం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చాం. రైతులు నష్టపోకుండా ఏం చేయాలో చేస్తాం.

### రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గు తాయి. ఒక్కోసారి పెరుగుతాయి. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదు కున్నాం. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుంది. కానీ పోటీలో మేం లేం కాబట్టి మాకు వర్తించదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ వెళ్లొద్దని చెప్పినా వినకుండా వెళ్లారు. ఇల్లీగల్ పనులు చేసి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణగా ఉండాలా? నేరాలు చేస్తుంటే మీ వెనక పోలీసులు రావాలా?

### జల్ జీవన్, పోలవరంపై చర్చ

జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించాం. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయి. 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం పైనా చర్చించాం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉప యోగించుకుంటే రాష్ట్రంలో కరవు లేకుండా ఉంటుంది. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారు.

జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది లక్ష్యం. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్కశాతం కూడా ఉపయోగించుకోలదు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను యూపీ ఖర్చు చేసింది. గుజరాత్‌లో ఇంటికంటికీ కుళాయి ద్వారా నిరంతరంగా నీళ్లు ఇస్తున్నారు.

కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచింది. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం.

### తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చాం. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుంది. కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చి పడ్డాయి... వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం.

### సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఏపీ చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నేను 9 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాటినే వాడు కుంటున్నాం.

రాజకీయం అంటే ప్రజల సమస్యల కోసం పని చేయడం రాజకీయం అవుతుంది. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో పని చేస్తోంది.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణస్వీకారానికి హాజరైన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# 'మత్తు'లో తిరుపతి చిత్తు!

మొదటి పేజీ తరువాయి..

ప్రధానంగా ఎస్వీ యూనివ ర్శిటీ సహా పలు ప్రభుత్వ-ప్రైవేటు కాలేజీలకు గంజాయి విస్తరించింది. ఎన్నికలకు ముందు ఒక ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను, గంజాయి ముఠా చావగొట్టిన వీడియా ఒకటి వైరల్ అయింది. అయినా ప్రభుత్వం గంజాయి అమ్మకాలను అణచివేయలేకపోతోంది. దీనితో తిరుపతితోపాటు, వివిధ ప్రాంతాల నుంచి తిరుపతిలో చదువుకునే యువత, మత్తుకు బానిసవుతున్న ఆందోళనకర పరిస్థితి.

చెన్నైతోపాటు, తిరుపతి కూడా ఎర్రచందనం అమ్మకాల బేరాలకు కేంద్రంగా మారింది. తిరుపతి నగరంలోని హొటళ్లు, వీటికి కేంద్రంగా మారాయన్న విమర్శలు ఇప్పటివి కావు. వీటి వెనుక ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీకి చెందిన నాయకుల హస్తాలు కనిపిస్తుంటాయన్నది బహిరంగ రహస్యం. ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీల అభ్యర్ధులకు ఎర్రచందనం స్మగ్లర్లే భారీగా విరాళాలు ఇస్తుంటాయన్నది అందరికీ తెలిసిందే. వైసీపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే అయితే.. జగన్ జమానాలో కేవలం ఎర్రచందనం అమ్మకాలతోనే వందల కోట్లు సంపాదించారన్న ప్రచారం లేకపోలేదు. ఈ విషయంలో టీడీపీ నేతలు కూడా మినహాయింపు కాదు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇప్పటికీ ఎర్రచందనం స్మగర్లను, ఎర్రచందనం దుంగలను పట్టుకుంటున్నారంటే, తిరుపతిలో ఈ ముఠాలు ఏ స్థాయిలో అడ్డా వేశాయో కనిపిస్తూనే ఉంది.

తిరుమల కొండపైకి మద్యం, మాంసం, గంజాయి సరఫరా అవడానికి కారణం.. కింద ఉన్న తిరుమలలో, వాటి మూలాలు బలంగా ఉండటమేనన్నది నిష్ఠుర నిజం. గతంలో చిన జీయర్‌స్వామి దీనిపై ఆందోళన కూడా వ్యక్తం చేశారు. దీనితో తిరుమల పవిత్రంగా ఉండాలంటే, తిరుపతిని మద్య-మాంస రహిత నగరంగా మార్చడం అనివార్యమని భక్తులు స్పష్టం చేస్తున్నారు.

కాగా ఇటీవల అలిపిరి వద్ద ఉన్న ముంతాజ్ హొటల్‌ను మూసివేయించేందుకు కృషి చేస్తానని, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. కొండ కింద అన్యమతస్తులకు ఆ హొటల్‌కు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. ఆ మేరకు టీటీడీ పాలవర్గ తొలి సమావేశంలోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపింది. అయితే ప్రభుత్వం టీటీడీ తీర్మానాన్ని బుట్టదాఖలు చేసింది.

ఆ హొటల్ పేరును ట్రై డెంట్‌గా మార్చడంతో, ప్రభుత్వ అనుమతులకు ఎలాంటి అడ్డంకి రాలేదు. అసలు తిరుమలపైన ఉన్న టీటీడీకి, తమ హొటల్‌కు సంబంధం లేదని హొటల్ యాజమాన్యం కూడా వాదించింది. పాలకులు సహజంగా హొటల్ వాదన వైపే మొగ్గు చూపారు. అయితే హొటల్ పేరు మారినప్పటికీ, యాజమాన్యం మాత్రం అదే ఒబెరాయ్ గ్రూప్ కావడం విశేషం. మరి అలిపిరి సమీపంలో పేరు మారిన ఆ ట్రైడెంట్ హొటల్‌లో, మద్యం-మాంసం అమ్మరని ప్రభుత్వం భావించిందేమో?

ఇటీవలి కాలంలో సనాతన ధర్మ పరిరక్షకుడిగా బహుళ ప్రచారం పొందుతున్న జనసేన దళపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా.. తిరుపతిని మద్య-మాంసరహిత నగరంగా మార్చే ప్రయత్నాలకు, నడుం బిగించకపోవడంపై భక్తుల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. తిరుపతిలో సనాతన ధర్మ పరిరక్షణ సభ నిర్వహించడంతోపాటు, ఇటీవలి కాలంలో ఇతర రాష్ట్రాల్లోని దేవాలయాలను చుట్టి వస్తున్న పవన్‌కల్యాణ్.. సొంత రాష్ట్రం.. అందునా తన పార్టీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించే తిరుపతిని, మద్య-మాంస రహిత నగరంగా మార్చాలన్న కోట్లాదిమంది వెంకన్న భక్తుల కోరికను నెరవేర్చేందుకు, ప్రభుత్వంలో తన పలుకుబడి ఎందుకు వినియోగించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇక హిందూమతంపై వందశాతం పేటెంట్ హక్కులు తీసుకున్న జాతీయ పార్టీ బీజేపీ కూడా, తిరుపతిని మద్య-మాంసరహిత నగరంగా మార్చేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడమే ఆశ్చర్యం. హిందుత్వ నినాదాలు, ఆలయాలపై దాడులు జరిగినప్పుడు గొంతు చించుకునే బీజేపీ.. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని పవిత్రంగా ఉంచాలని డిమాండ్ చేసి, దానిని సాధించకపోవడం బట్టి.. ఆ పార్టీ హిందుత్వను సొమ్ము చేసుకునేందుకు మాత్రమే, ఆ నినాదం ఎత్తుకున్నట్లు కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిజానికి బీజేపీ కూటమిలో భాగస్వామి. ఈ నేపథ్యంలో బీజేపీతోపాటు.. జనసేన ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తే, తిరుపతి మద్య-మాంసరహిత నగరంగా ఎందుకు మారదన్నది భక్తుల వాదన.

# నిరుపేద యువకుడికి రేవంత్ ఉచిత చార్జింగ్ వాహనం

మొదటి పేజీ తరువాయి..

బాధపడుతున్నాడు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరగడంతో నడవలేని పరిస్థితికి వచ్చాడు. అయితే రాకేష్‌కు ఆరోగ్యం మెరుగు కావాలంటే ఖరీదైన ఇంజక్షన్లను క్రమం తప్పకుండా ఇవ్వాలని వైద్యులు సూచించారు. పేదరికంలో ఉన్న రాకేష్ కుటుంబం ఖరీదైన వైద్యం చేయించలేక పోతుందని, పత్రికలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు.

ములకనూరులోని ఓ ప్రైవేటు కాలేజీలో రాకేష్ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. స్వగ్రామం నుంచి ములకనూరు వెళ్లి రావడానికి చార్జింగ్ వెహికల్ ను కూడా ప్రభుత్వం అందించనున్నది. తమ బిడ్డను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాకేష్ తల్లిదండ్రులు గూళ్ల సమ్మయ్య, లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ కృష్ణా నీళ్ల అక్రమ తరలింపు

మొదటి పేజీ తరువాయి..

కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించు కుంటుంటే ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి బెల్లం గొట్టిన రాళ్లలాగా చలనం లేకుండా పడి ఉన్నరు. కృష్ణా జలాల్లో ఏపీ తాత్కాలిక వాటా 512 టిఎంసీలు, కానీ ఇప్పటి వరకు 657 టీఎంసీలు తరలిస్తే మీ నోరు పెగలదా? మిమ్మల్ని ఎన్నుకున్నది ఎందుకు? గడిచిన 25 రోజుల్లోనే 60 టిఎంసీలు తరలించారు. అంటే రోజుకు రెండు టిఎంసీలు. తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్, తెలం గాణ ప్రజల పాలిట పెను శాపం. సీఆర్పీఎఫ్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేసినం. నాగార్జున సాగర్ ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకోవాలని కోరినం. నవంబర్ 30, 2023 నాడు ఏ స్టేటస్ లో ఉందో, అదే స్టేటస్ ఉండాలని తీర్మానం చేసినం. ఏడాది నుంచి చేతుల్లోకి తీసుకోవడంలో కాంగ్రెస్ ఫెయిల్. మన చేతిలో ఉండే కుడి కాల్వ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులు ఏపీ తీసుకుపోరు కదా? మీ చేతగాని తనం, నిర్లక్ష్యం వల్ల తెలంగాణకు పెద్ద దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నది.

సీఆర్పీఎఫ్ బలగాల చేతిలో ఉన్న ప్రాజెక్టు నుంచి ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లు తరలిస్తున్నది. కేంద్ర ప్రభుత్వాన్ని అడగవు, చంద్రబాబును అడగవు. చంద్రబాబును అడిగే ధైర్యం లేదు. కేంద్రం ను అడిగే దమ్ము లేదు. ఎగరుమంటే విపక్షం మీద వికారపు భాషలో జానెడు జానెడు ఎగురుతడు. ఎగరాల్సిన చోట ఎగరటం చేతనైతలేదు. తెలంగాణ సాగు నీటి, తాగు నీటి అవసరాలకు నిల్వ ఉంచాల్సిన నీటిని ఏపీ తరలిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు?

ఈ ఏడాదికి కృష్ణాలో 1010 టీఎంసీల నీళ్లు వచ్చాయి. తాత్కాలిక ఒప్పంద ప్రకారం అనుకున్నా ఏపీ 666 టీఎంసీలు రావాలి. కానీ ఏపీ ఇప్పటికే 657 టిఎంసీలు వాడింది. ఏపీకి మిగిలిన హక్కు కేవలం 9 టీఎంసీలే ఇవ్వాళ కూడా సాగర్ కుడి కాల్వలో 10వేల క్యుసెక్కులు పోతున్నయి. తెలంగాణకు ఆ రేషియో ప్రకారం చూసిన 343 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలి. ఈరోజుకు తెలంగాణ వాడుకున్నది ఎంత అంటే 220 టీఎంసీ మాత్రమే. ఇంకా తెలంగాణకు 123 టీఎంసీలు రావాలి.

123 మరియు 9 టీఎంసీలు కలిపితే 132టీఎంసీ. శ్రీశైలం, సాగర్ లో కలిసి ఉన్న నీళ్లు 100 టీఎంసీలు. ఈ వందలో ఏపీ తరలిస్తూ ఉన్నది. తెలంగాణ నష్ట పోతున్నది. కాంగ్రెస్ గుడ్లు అప్పగించి చూస్తున్నది. ఏపీ నుంచి తెచ్చుకున్న మీ అడ్వైజర్ ఏం చేస్తున్నడు. ఇంజినీర్లు ఏం చేస్తున్నరు. నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నడు? నాగార్జున సాగర్ ఎండీడీఎల్ 510, ఈరోజు ఉన్నది 50 టీఎంసీలు. శ్రీశైలం ఎండీడీఎల్ 834, ఈరోజు ఉన్నది 50టీఎంసీలు. రెండు కలిపి మొత్తం 100 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నయి. ఉన్నయి తక్కువ తెలంగాణకు రావాల్సింది ఎక్కువ. ఇప్పటికైనా కళ్లు తెరవండి. అన్యాయం అడ్డుకోండి. యాసంగి పంటకు నీళ్లు ఇస్తమని కోట్లు పెట్టి పత్రికల్లో యాడ్స్ ఇచ్చారు. సాగర్ ఎడమ కాల్వ కింద నల్గొండలో లక్షా 45 వేల ఎకరాలు, సూర్యపేటలో 2లక్షల 35వేల ఎకరాలు, ఖమ్మంలో 2లక్షల పైగా ఎకరాలు, మొత్తంగా 6లక్షల 38వేల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నరు.

నాలుగు తడుల నీళ్లు ఇస్తే గాని పంటలు పండవు. దాదాపు 30, 35 టీఎంసీల నీళ్లు కావాలి. ఏఎంఆర్ ఎస్ఎల్బీసీ కింద 2లక్షల 40వేల ఎకరాల్లో పంట వేశారు.ఈ పంటలకు కూడా మూడు నాలుగు తడుల నీళ్లు ఇవ్వాలి. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యపేట, హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ నాగార్జున సాగర్‌పై ఆధారపడి ఉంది. ఇప్పటికైనా కండ్లు తెరవండి. రైతుల పంటలు కాపాడాలంటే తక్షణం కేంద్రం మీద ఒత్తిడి తేవాలి. ఏపీ జలదోపిడిని తక్షణం అడ్డుకోవాలి. కేఆర్ఎంబీ ఆఫీసు ముందు ధర్నా చేద్దాం పదండి. పోదాం పదా.. కేంద్ర జలశక్తి మంత్రి కార్యాలయం ముందు ధర్నా చేద్దాం. మీకు చేతగాకుంటే మీ వెంట మేమూ వస్తాం. అఖిల పక్షాని తీసుకుపోండి. మిమ్మల్ని గెలిపించింది పంటలు ఎండగొట్టడానికా, తాగు నీటి కోసం ప్రజలు గోస పడడానికా? తక్షణమే సాగర్ కుడి కాల్వకు నీళ్లు విడుదల ఆపాలి. ముచ్చుమర్రి నుంచి తోడుతున్న నీళ్లను ఆపాలి. పోతిరెడ్డి పాడు ద్వారా తరలిస్తున్న నీటిని ఆపాలి. ఉన్న 100 టీఎంసీలన్నా మనం తెచ్చుకుంటే మన పంటలు ఎండవు. కొద్దో గొప్పో సర్దుకొని వ్యవహారం నడిపించవచ్చు. పంటలు దెబ్బతినడం కాదు, తాగు నీళ్లు కూడా లేని పరిస్థితి వస్తుంది.

ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తున్నది. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నది. ఏపీ ఇష్టం ఉన్నట్లు నీటిని తరలిస్తున్నది. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి ఇక్కడ అధికారంలో ఉండటంతో నీటి తరలింపు సులువు అయ్యింది. పార్లమెంట్ లో బిఆర్ఎస్ ఉంటే మా వాళ్లు దద్దిరిల్లింప చేసేవాళ్లు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ. కాంగ్రెస్, బీజేపీ చెరో 8 మంది గెలిచి ఏం ప్రయోజనం. ప్రశ్నించే గొంతు పార్లమెంట్ లో లేదు. కాంగ్రెస్‌కు సోయి లేదు, బిజేపికి పట్టి లేదు. రెండు పార్టీలు తెలం గాణకు అన్యాయం చేస్తున్నాయి. కేంద్రంలో తనకున్న తిరుగులేని బలం వల్లనే చంద్రబాబు నాయుడు ఇష్టారీతిన జలదోపిడి చేస్తున్నడు. తెలం గాణ ముఖ్యమంత్రి ఆ జలదోపిడిని ప్రశ్నించకుండా, అడ్డుకోకుండా పరోక్షంగా సహకరిస్తున్నడు. రేవంత్ వైఖరి ఎంత బేలగా, ఎంత హాస్యాస్పదంగా ఉందంటే త్రిమెన్ కమిటీ సమావేశాన్ని డిమాండ్ చేసేంత సత్తా కూడా లేదు. ప్రతి సంవత్సరం కేఆర్ఎబీ పరిధిలోని ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది ఇంతవరకు త్రిమెన్ కమిటీ మిటింగ్ పెట్టలేదు. అంటే బోర్డు వ్యవహారం ఎంతగా దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బోర్డు కేంద్రం కంట్రోల్ లో ఉందా, ఏపీ కంట్రోల్ లో ఉందా అనుమానం వస్తున్నది. కేంద్రం రెండు రాష్ట్రాలను ఎందుకు సమానంగా చూడటం లేదు?

త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టకుంటే రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలి కదా. ఎందుకు చేయడం లేదు? బోర్డు పై సీరియస్ గా ఒత్తిడి చేయరు. త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టుమని డిమాండ్ చేయరు. నీళ్ళు తరలించుకు పోతుంటే శిలా విగ్రహాల్లాగా పడి ఉంటరు. ప్రేక్షక పాత్ర వహించడానికా మిమ్మల్ని ఎన్నుకున్నది? అప్పుడే నీటి ఎద్దడి ప్రారంభమైంది. సాగు నీటి కోసం సాగర్ ఆయకట్టు రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నరు. నేను బీజేపీని కూడా అడుగుతున్నా 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నరు. ఎందుకు ఎత్తుక తిననా? మొత్తుకు సావనా? కేంద్రం మంత్రిగా ఉండి కిషన్ రెడ్డి గారూ.. ఏం చేస్తున్నారు. మీకు బాధ్యత లేదా? మీకు ఏపీ చేస్తున్న జలదోపిడి కనబడటం లేదా? కృష్ణా బోర్డు మీ పరిధిలోనే ఉన్నది. మీరు ఆర్డర్ వేస్తే ఏపీకి తరలిపోతున్న నీళ్లు ఆగవా? ఏపీ జలదోపిడి కిషన్ రెడ్డి గారికి కనబడటం లేదా సికింద్రాబాద్ ప్రజలు కూడా తాగు నీటి సమస్య ఎదుర్కుంటారు. మీరు ఏపీ నీళ్ల తరలింపుపై రివ్యూ చేయండి.

త్రిమెన్ కమిటీ ఎందుకు ఈ సారి సమావేశం కాలేదు? కమిటీ నిర్ణయించకుండా నీళ్ల తరలింపు ఎలా అని ప్రశ్నించండి. మీ ప్రతాపం మా మీదనేనా? సీఆర్పీఎఫ్ బలగాలు తక్షణం తొలగించాలని కిషన్ రెడ్డి ని కోరుతున్నా. కేసీఆర్ సాగర్ ను తెలంగాణ ప్రభుత్వం పరిధిలో ఉంచేందుకు కొట్లాడారు. మీరు ఎందుకు కొట్లాడటం లేదు? ప్రాజెక్టులకు అనుమతులు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అవుతున్నది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు చణాకా కొరటా, చిన్న కాళేశ్వరం, గూడెం ప్రాజెక్టు ఇలా అనేక ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చాం. అనుమతులు కాదు కదా, చివరి దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులను సాధించడం లేదు. డిపిఆర్ లు వాపస్ అవుతున్నయి. పాలమూరు ప్రాజెక్టు, వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీ డీపీఆర్ వెనక్కి వచ్చింది. సీతమ్మ సాగర్ కు అన్ని అనుమతులు తెచ్చినం. చివరి అనుమతి రావాల్సి ఉంటే, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ రిజెక్ట్ చేసింది. సమ్మక్క సాగర్ పరిస్థితి అట్లనే ఉన్నది. ప్రాజెక్టులకు అనుమతులు తేరు, ఉన్న నీటి కేటాయింపులను సక్రమంగా వినియోగించరు.

ఉద్దేశ్యపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టిన్రు. గట్టిగ చేస్తే ఆరు నెలల్లో చేసే పని. కాళేశ్వరం కూలి పోయిందని దొంగ ప్రచారం చేశారు. కాళేశ్వరంలో అనేక భాగాల ఉన్నయి. ఏడు బ్లాకుల్లో ఒక బ్లాకులో ఒక పియ్యర్ కుంగింది. దాన్ని రిపేర్ చేయకుండా చోద్యం చేస్తున్నారు. రైతులు నీళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నరు. కుట్రతో రిపేర్లు ఆలస్యం చేసి రైతుల నోట్లో మట్టి కొడుతున్నరు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సీఎం చోద్యం చూస్తున్నరు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

03

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025



# పాఠశాల విద్యాశాఖకు ఒకటే డ్యాష్ బోర్డ్

- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ
- పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం
- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్ ల స్థానంలో ఒకటే యాప్
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

**అమరావతి:** ఆంధ్రమోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్‌లో పూర్వ విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్ లు, స్టెమ్ ల్యాబ్ లు, స్కూల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

### పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్

ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్ ల స్థానంలో ఒకే యాప్ ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డ్యాష్ బోర్డ్ రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్ లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు.

జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్ కు ఒక టీచర్ ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# 22ఏలో ఉన్న భూమిని కబ్జా చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

- ఇటలీలో జాబ్స్ ఇప్పిస్తానని రూ.7కోట్లు మోసం
- ఫిర్యాదుదారులను నుంచి ఆర్జీలను స్వీకరించిన మంత్రి సబిత, సుజయకృష్ణ రంగారావు

**అమరావతి, మహానాడు:** గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భూ కబ్జా, సమస్యలతోపాటు అనేక సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి అర్జీదారులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి, ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ సుజయ క్రిష్ణ రంగారావు వినతులు స్వీకరించారు. భూ సమస్యలపై సంబంధించిన అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.





శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన యువకులు విజ్ఞప్తి చేస్తూ..కొచ్చెర్ల ధర్మారెడ్డి అనే వ్యక్తి చెందిన రెడ్డెం ఇటలీలో జాబ్ ఇప్పిస్తానని 350 మంది దగ్గర సుమారు రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేశారని పిర్యాదు చేశారు. కొచ్చెర్ల ధర్మారెడ్ అనే వ్యక్తి పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

- తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, దామినేడు గ్రామానికి చెందిన వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులతో కుమ్మకై 22ఏలో ఉన్న భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి చెవిరెడ్డిపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, మెలుపాక గ్రామానికి చెందిన యెల్లేడి వీర వెంకట సత్య మాధవరావు విజ్ఞప్తి చేస్తూ..వ్యవసాయ పంపుసెట్లకు ట్రాన్స్ ఫార్మర్ వేయుటకు రైతులు వద్ద లంచం తీసుకున్న ఏ.ఈ డెక్కా కనకరాజు ను ప్రశ్నించినందుకు వైసీపీ నాయకుల ప్రోద్భలంతో మాకు పోలాలకు కరెంట్ లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఏ.ఈ కనకరాజు పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు, అడవి తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన రమణబాయి (72సం..) అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ హయాంలో ఇచ్చిన టిడ్కో ఇంటి చేయడానికి మున్సిపల్ అధికారులు, బ్యాంక్ అధికారులు లోన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. నీకు వయస్సు అయిపోయింది కాబట్టి లోన్ ఇవ్వడం కుదరదని మొత్తం రూ.3లక్షలు ఒకేసారి కట్టాలి లేదంటే ఇంటిలో సామాను బయట వేస్తామని బెదిరిస్తున్నారని బాధితురాలు వాపోయారు.
- పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామానికి చెందిన పప్పుల అనుషా అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త (అప్పారావు లేట్) కు రావాల్సిన ఆస్తిని తన మరిది, అత్త కలిసి తనకు రాకుండా అడ్డుపడుతున్నారు..దీని వల్ల పిల్లల చదివించడం కష్టంగా మారిందని అన్నారు. కాబట్టి ఆస్తిలో తన భర్తకు రావాల్సిన ఆస్తిని తనకు వచ్చే విధంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





- గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామానికి చెందిన దాడ్డా బుల్లోడు అనే వ్యక్తి విజ్ఞప్తి.. చేస్తూ.. తన పోలంను రెవిన్యూ అధికారులు అన్లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి తన పోలం అన్లైన్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని నేతలను కోరారు.
- ఏలూరు జిల్లా, నూజీవీడు మండలం, గొల్లపల్లి గ్రామానికి చెందిన చల్లార సత్యనారాయణ, విజ్ఞప్తి చేస్తూ..తన భార్య పేరు మీద ఉన్న 5 ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. కబ్జా నుంచి తన భూమిని విడిపించాలని నేతలను కోరారు.
- ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలం, కంకణంపాడు గ్రామానికి చెందిన కుంచా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ..గన్నవరం గ్రామానికి చెందిన రెడ్డెం పద్మ వారు తన భూమిని కబ్జా చేసి వేరే వ్యక్తులు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు..దయచేసి వారి పై చర్యలు తీసుకొని తన పోలం తనకు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు.
- పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు గుదె ఇందుశ్రీ విజ్ఞప్తి చేస్తూ.. కేవలం కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారమని పింఛన్ తీసుకోవడానికి అన్ని అర్హతలు పింఛన్ రాకుండా కొంత మంది వైసీపీ నేతలు అడ్డుకున్నారు. దయచేసి తనకు దివ్యాంగురాలు పింఛన్ ఇప్పించవల్సిందిగా కోరారు.
- అనకాపల్లి జిల్లా, మునగపాడు మండలం, యలమంచిలి గ్రామానికి చెందిన గుంట్ల రణమ అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. 2014-19లో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటి నుంచి చెత్త సేకరణ చేయడానికి ఉద్యోగం ఇచ్చిన్నారు..2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నేను తెలుగుదేశంపార్టీ కార్యకర్త అనే ఒక కారణంతో ఆ ఉద్యోగం నుంచి తొలగించారు..

## విజయవాడలో సంగీత విభావరికి

# ఎలా భద్రత కల్పించారు?

- కూటమి ప్రభుత్వ దురుద్దేశాలు మాకు తెలుసు
- జగన్‌కు రక్షణ కల్పించాలని గవర్నర్‌ను కోరాం
- ఎన్నికల కోడ్ అంటూ పోలీసులు కుంటి సాకులు చెబుతున్నారు
- పోలీస్ భద్రత తొలగించడంపై గవర్నర్ ఆశ్చర్యపోయారు
- శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ వెల్లడి

**విజయవాడ:** మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటనల్లో ప్రభుత్వం ఆయనకు ఏ మాత్రం కల్పించడం లేదంటూ.. మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరు నాగేశ్వరరావుతో పాటు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, ఎం.అరుణ్‌కుమార్ తదితరులు రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

జగన్, బుధవారం గుంటూరు మిర్చియార్డు సందర్శన సందర్భంగా ప్రభుత్వం ఏ మాత్రం భద్రత కల్పించకపోవడాన్ని ప్రస్తావించిన వారు, ఇకనైనా జగన్‌కు రక్షణ కల్పించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ నేతలందరితో కలిసి రాజ్‌భవన్ వద్ద మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చూపుతోందని, దురుద్దేశంతోనే ప్రభుత్వం ఆ పని చేస్తోందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు.

బుధవారం గుంటూరు మిర్చియార్డు సందర్శన సందర్భంగా, జగన్‌కు ప్రభుత్వం కుట్రపూరితంగా భద్రత తొలగించిన విషయాన్ని గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని ఆయన వెల్లడించారు. ఇది పునరావృతం కాకుండా విచారణకు ఆదేశించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామని చెప్పారు. మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నిన్న (బుధవారం) గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లి రైతులను పరామర్శించారు. ధర లేక నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న సాయాన్ని ఆరా తీసేందుకు ఆయన గుంటూరు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయనకు ఉన్న జడ్ ప్లస్ భద్రతను పోలీసులు తొలగించారు.

యూనిఫామ్‌తో ఒక్క కానిస్టేబుల్ కూడా అక్కడ లేరు. ఆయన భద్రతకే ముప్పు కలిగించేలా పోలీసులు వ్యవహరించారు. ప్రభుత్వం దురుద్దేశంతోనే అలా వ్యవహరించింది. అందుకే జగన్‌కు రక్షణ కల్పించాలని, చట్టం తన పని తాను చేసేలా చూడాలని గవర్నర్‌గారికి నివేదించాం. జగన్‌కు పోలీసులు భద్రత తొలగించడంపై గవర్నర్‌గారే ఆశ్చర్యపోయారు. తక్షణం దీన్ని పరిశీలిస్తామని, విచారణ జరిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### ఎన్నికల కోడ్‌కు, భద్రతకు ఏం సంబంధం?:

మాజీ సీఎం జగన్ జడ్ ప్లస్ భద్రతను తీసేయడం చూస్తే, ఈ ప్రభుత్వం ఆయనను ఏం చేయాలని అనుకుంటుందో అర్థం కావడం లేదు. చంద్రబాబు మాజీ సీఎంగా ఉన్నప్పుడు వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం



ఏనాడు ఇలా వ్యవహరించలేదు. కానీ కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా జగన్‌ను ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో, ఒక దురుద్దేశంతోనే భద్రతను తొలగించింది. ఎన్నికల కోడ్‌కు, బందోబస్తుకు సంబంధం లేదు. మాజీ సీఎం అయిన ఆయనకు జడ్ ప్లస్ భద్రత అన్ని సందర్భాల్లోనూ వర్తిస్తుంది. ఒకవేళ, ఎన్నికల కోడ్ ఉంటే జడ్ ప్లస్ భద్రత కల్పించడం కుదరదు అని ముందుగా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? ఇదే ఎన్నికల కోడ్ విజయవాడలో జరిగిన సంగీత విభావరీ సందర్భంగా ఎందుకు అమలు చేయలేదు? రైతులు పడుతున్న కష్టాలను తెలుసు కునేందుకు మిర్చియార్డ్ కు వైయస్ జగన్ వెడితే ఎన్నికల కోడ్ పేరుతో ఇబ్బందికర పరిస్థితిని కల్పించారు.

అనుమతి లేకుండా మిర్చియార్డ్‌కు వెళ్ళారంటున్న పోలీసులు ముందురోజు మేము సమాచారం ఇచ్చినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుభరోసాను క్రమం తప్పకుండా ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయ్యింది. రాష్ట్రం నుంచి ఇవ్వకపోగా, కేంద్రం నుంచి వచ్చింది కూడా రైతులకు ఇవ్వలేదు.

ఆర్బీకేల ద్వారా మా హయంలో విత్తనం నుంచి విక్రయం దాకా అండగా ఉన్నాం. నేడు ఆ వ్యవస్థనే నిర్వీర్యం చేశారు. నేడు దళారీలు రైతులను దోచుకుంటున్నారు. ఎరువులు, విత్తనాల ధరలను ఎవరూ నియంత్రించే పరిస్థితి కనిపించడం లేదని.. వీటన్నింటి వల్ల రాష్ట్ర రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిందని బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు.

# ఒక నీచుడికి మరో నీచుడి పరామర్శనా?

- రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు
- రెండు రోజులు ఏపీకి వచ్చి అల్లర్లు సృష్టించి తిరిగి బెంగళూరు వెళ్ళి జగన్ రెడ్డి పబ్జీ ఆడుకుంటున్నాడు
- మానవతామూర్తి భువనమ్మని అసభ్యకరంగా మాట్లాడిన అరాచకవాదిని పరామర్శించేందుకు మరో అరాచకవాది పరామర్శకు వెళ్ళడం విచిత్రం
- వంశీపై ఉన్న అన్ని ఆరోపణలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే శాశ్వతంగా వంశీ జైల్లోనే ఉంటాడు
- వైసీపీ హయాంలో జరిగిన అన్ని అక్రమాలు, అవినీతిపై విచారణ జరుగుతోంది
- వైసీపీలో ఉన్న 90 శాతం మంది నాయకులు జైలుకు వెళ్ళనున్నారు.
- నిజంగా జగన్ రెడ్డి ప్రజాపక్షపాతి అయితే అసెంబ్లీకి రావాలి
- తప్పకుండా అతనికి మైక్ ఇస్తాం.. ప్రతీ విషయంపై చర్చించిస్తాం
- మంత్రి ఎస్ సవిత, మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు

**మంగళగిరి:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి జగన్ రెడ్డి మిర్చి యార్డుకు వెళ్ళడం, అక్కడికి వెళ్ళి ప్రభుత్వంపై విషం చిమ్మడాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఖండించారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ...

"పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి అధికారం కోల్పోయాక మహిళలు, రైతుల మీద ప్రేమ పుట్టింది. రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా రైతులంటూ దగా చేశాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేము ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోవడం చూసి జీర్ణించుకోలేక ప్రభుత్వంపై జగన్ రెడ్డి నత్యం విషం చిమ్ముతున్నాడు. మాజీ ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యేగా ఉన్న జగన్ రెడ్డి ఎన్నికల



కోడ్ ఉన్నా బేఖాతర్ చేశాడు. వైసీపీ పార్టీ చీటీని జగన్ రెడ్డే చింపేశాడని ప్రజలకు అర్థమై 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డి బుద్ధి రాలేదు" అని అన్నారు.

### రైతులపై జగన్ రెడ్డి కపట ప్రేమ

"మిర్చి రైతులకు అండగా ఉంటానని పెద్ద డ్రామాకు తెరలేపాడు. మహానుభావా నువ్వు మిర్చి యార్డుకు వస్తే మాకు ఇంకా నష్టం చేకూరుతుందని రైతులు గగ్గోలు పెట్టారు. దాంతో వైసీపీ మూకలను రైతన్నలు వేషాలు వేయించి యార్డులో పంపించారు. 2014-19, 2019-24, నేడు ఉన్న మిర్చి ధరలపై చర్చకు జగన్ రెడ్డి సిద్ధమా? 2017లో క్వింటా మిర్చి ధర రూ.7 వేలు పలికినప్పుడు రైతులు నష్టపోకూడదని రూ.1,500 బోనస్ ఇచ్చి వారిని చంద్రన్న ఆదుకొని రైతుల పక్షపాతిగా నిలిచారు.

నాటి నుంచి నేటు వరకు రైతున్నల సంతోషం కోసం చంద్రబాబు గారు, లోకేష్ గారు అహర్నిసలు శ్రమిస్తున్నారు. అందులో భాగంగానే జగన్ రెడ్డి పెట్టిపోయిన రూ.1,680 కోట్ల ధాన్యం బకాయిలను ఈ మంచి ప్రభుత్వం విడుదల చేసింది. నాణ్యతమైన ఎరువులు, మందులు, డ్రిప్ ఇరిగేషన్, పనిముట్లను ప్రభుత్వం అందిస్తుంది. గత ఐదేళ్లలో రైతన్నలకు జగన్ రెడ్డి ఏం చేశాడు?" అని ప్రశ్నించారు.

### ఇక్కడ అల్లర్లు సృష్టించి బెంగళూరు పోయి పబ్జీ ఆడుతుంటాడు

"కడపకి వెళ్తే ఎంతోమంది కాంట్రాక్టర్లు అర్జీలు ఇస్తున్నారు. త్రాగు నీరు సమస్య పెరిగిపోయింది. బీసీ బిడ్డలు చదువుకునే హాస్టల్లను కూడా జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశాడు. ముఖ్యంగా సాగు, త్రాగు నీరు లేక రాయలసీమ ప్రజలు ఇబ్బందులుపడ్డారు. 2019 ఎన్నికల్లో కొత్త ప్రాజెక్టులు కడతాను, రిజర్వాయుర్లు పూర్తి చేస్తాను, కాలువలు వెడల్పు చేసి ప్రతీ ఎకరాకు నీరు ఇస్తానని హామీ ఇచ్చి గాలికి వదిలేశాడు. అన్నమయ్య డ్యాం మెంటెయిన్ చేయలేని వ్యక్తి జగన్ రెడ్డి. నిజంగా రైతులకు జగన్ రెడ్డి మంచి చేసి ఉంటే ఎందుకు పరదాలు కట్టుకొని తిరిగాడు. నేడు ప్రజలంటే ప్రాణం అన్నట్లు రోడ్డుపై తిరుగుతున్నాడు. రెండు రోజులు విజయవాడలో ఉండి అల్లర్లు రేపి 4 రోజులు బెంగళూరుకు వెళ్ళి పబ్జీ ఆడుకుంటాడు. జగన్ రెడ్డిని చూసి వైసీపీ నాయకులు ఆందోళనలో పడిపోయారు. పార్టీ ఉనికిని కాపాడేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. నేడు రాజారెడ్డి రాజ్యాంగం పోయి అంబేద్కర్ రాజ్యాంగం అమలవు తోంది. అందుకే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ వంశీని అరెస్ట్ చేసింది. పోలీసులు ఎక్కడున్నా వదిలిపెట్టను, బట్టలూడదీస్తానని జగన్ రెడ్డి వాడిన భాష సరైనది కాదు. పిచ్చి బాగా ముదిరితే లండన్ వెళ్ళి మందుల డోస్ పెంచుకోవాలి" అని సూచించారు.

ఎంతో మందికి విద్య, వైద్య దానం చేస్తూ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలందిస్తున్న భువనమ్మ గారిపై అసెంబ్లీ సాక్షిగా వంశీ అసభ్యకరంగా మాట్లాడాడు. జగన్ రెడ్డి పైశాచికానందం పొందాడు. అతన్ని పరామర్శించేందుకు జగన్ రెడ్డి వెళ్ళడం సిగ్గు చేటు. మహిళల పట్ల జగన్ రెడ్డికి అసలు గౌరవమే లేదు. సొంత చెల్లిని, తల్లిని గెంటేసిన నీచుడు జగన్ రెడ్డి. సెక్షన్‌లు కూడా జగన్ రెడ్డే చెప్పి నాపై, అచ్చెన్నాయుడు పై, అయ్యన్నపాత్రుడు పై, జేసీ ప్రభాకర్ రెడ్డి పై, రఘురామకృష్ణంరాజు పై, కొల్లు రవింద్ర పై ఇలా అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతీ ఒక్కరిపై అక్రమ కేసులు బనాయించి వేధించారు. చివరకు భవిష్యత్ తరాలకు దార్శనికతను పరిచయం చేసిన చంద్రబాబు గారిపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేశారు" అని తెలిపారు.

### ప్రజా పక్షపాతి అయితే జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి

"ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం మేము పోరాటం చేశాం. అసెంబ్లీ సాక్షిగా ప్రజల తరపున గళం విప్పాం. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చకు రావాలి. మీకు మైకు ఇచ్చే బాధ్యత మాది. తప్పకుండా జగన్ రెడ్డి మాట్లాడేందుకు సమయం కేటాయిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అన్ని అక్రమాలు, దౌర్జన్యాలు, కుంభకోణాలపై చర్చించుకుందాం" అని సవాల్ చేశారు.

### పోలీసులను బెదిరించే విధంగా జగన్ రెడ్డి వ్యాఖ్యలు: సుజయకృష్ణ

అనంతరం మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ..." జైల్లో ఉన్న అరాచకవాది వల్లభనేని వంశీని పరామర్శించి పోలీసులను బెదిరించే విధంగా జగన్ రెడ్డి వ్యాఖ్యలున్నాయి. ఐదేళ్ళు గన్నవరం నియోజకవర్గంలో ఎన్నెన్ని అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు వల్లభనేని వంశీ చేశాడు. మహిళలు, దళితులు, బీసీలను ఊచకోత కోసిన వంశీ గురించి జగన్ రెడ్డి బాధపడుతున్నాడు. చరిత్రలో ఎన్నడూ దేశంలో ఒక రాజకీయ పార్టీ కార్యాలయంపై మరో రాజకీయ పార్టీ దాడులు చేయలేదు.

జగన్ రెడ్డి ఆదేశాలతో దేవాలయంలాంటి టీడీపీ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసినందుకు గాను పూర్తి ఆధారాలతో వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాంటి వ్యక్తికి జగన్ రెడ్డి వత్తాసు పలుకుతూ పోలీసును బెదిరించడం కరెక్ట్ కాదు. దీన్ని ఖండిస్తున్నా. వంశీపై ఉన్న అన్ని అవినీతి, అక్రమ, దౌర్జన్యాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే శాశ్వతంగా వంశీ జైల్లోనే ఉంటాడు. వైసీపీ హయాంలో జరిగిన అన్ని అక్రమాలు, అవినీతిపై విచారణ జరుగుతోంది.. వైసీపీలో ఉన్న 90 శాతం మంది నాయకులు జైలుకు వెళ్ళడం ఖాయం" అని అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ||



## ఎస్సీ వర్గీకరణలో రేవంత్ రెడ్డి పాత్రేమీ లేదు

- షమీమ్ అఖ్తర్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి
- అన్ని వర్గాలకు న్యాయం చేసేలా వర్గీకరణ చేపట్టాలి
- వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు
- దళిత బంధు నిధులను బడ్జెట్ లోపు విడుదల చేయాలి
- దళిత బంధు సాధన సమితి సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని, సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుల మధ్య పంచా యతీ పెట్టవద్దని, ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.

గురువారం నాడు తన నివాసంలో జరిగిన దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు మహేష్ కోగిల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. షమీమ్ అఖ్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి, వెంటనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారని, వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారని అన్నారు. వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దని సూచించారు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంకా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారని, దళిత కుటుంబాలకు రూ 10 లక్షలకు బదులు రూ 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారని తెలిపారు.

ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగిలిన 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను విడుదల చేయాలని సవాలు చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలని అన్నారు. ఎస్సీలకు బడ్జెట్ లో రూ. 33 వేల కోట్లు కేటాయించి... కేవలం రూ 9800 కోట్లే ఖర్చు చేశారని ఎండగట్టారు.

రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదని, మానవత్వం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆలోచన పెద్దగా ఉండేదని, చిన్నవాళ్లపై చూపు ఉండేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నదని, చూపు పెద్ద వాళ్లపైనే ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదని, అంబేద్కర్ తో పాటు, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు మంత్రివర్గం మొత్తం వెళ్లి పూలదండలు వేయాలని డిమాండ్ చేశారు.

లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి తాము అంబేద్కర్ ను గౌరవించుకుంటామని తేల్చిచెప్పారు. అంబేద్కర్‌ని గౌరవించని ముఖ్యమంత్రి మన ఆకలిని అర్థం చేసుకుంటారా ? అని ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన అని, పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటుంటారని పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందని, అంబేద్కర్ పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. రెండు మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని, దళితులకు మంచి రోజులు వస్తాయని స్పష్టం చేశారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెట్టారని, ఎన్నికల కోసం కాకుండా... రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారని తెలిపారు.

మరోవైపు, అట్టడుగు వర్గాలకు సరైన మార్గం చూపాలన్నదే కేసీఆర్ ఆలోచన విధానమని, దళితుల్లో పేదరికాన్ని పారద్రోలడానికి కేసీఆర్ ఆనాడు సంకల్పించారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. ఒక్కో దళిత కుటుంబానికి రూ 10 లక్షల ఇవ్వాలన్న విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, అంత ధైర్యంగా నిర్ణయం తీసుకున్న సాహసోపేత నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. దళితుల కోసం రూ 57 వేల కోట్లు ఖర్చు చేయాలని కేసీఆర్ భావించారని, కేసీఆర్ ఆలోచన అమలైతే దళిత కుటుంబాల్లో దరిద్రం ఉంటుందా ?అని అడిగారు. దళిత బంధును అమలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ దళితులను మోసం చేస్తూనే ఉందని విమర్శించారు. దళిత బంధు సాధన సమితి ఉద్యమానికి అండగా ఉన్నందుకు ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ , చిటిమల్ల సమ్మయ్య, మడికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మైనారిటీల సంక్షేమానికి పిఎంజెవికె కింద రూ. 600 కోట్లు ఇవ్వండి

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లేఖ
- రూ.1000 కోట్ల ప్రతిపాదనలో 60%కేంద్ర వాటా ఇవ్వాలని కోరిన మంత్రి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి, మైనారిటీ ప్రజల జీవన నాణ్యతను పెంపొందించ డానికి ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద (PMJVK) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కేంద్రం వాటా కింద రూ. 600 కోట్లు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం లేఖ రాశారు. కేంద్రమంత్రికి రాసిన లేఖలోని ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ అమరావతిలో మంత్రి ఫరూక్ ఒక ప్రకటనను విడుదల చేశారు.

## మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట

- నారీశక్తి వందన్ బిల్లు ద్వారా 33% మహిళా రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం.
- మోదీ కేబినెట్‌లో మహిళా నేతలకు కీలక పదవులు
- రేఖా గుప్తా నాయకత్వంలో ఢిల్లీ అభివృద్ధి చెందడం ఖాయం
- హర్షం వ్యక్తం చేసిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి
- ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా బాధ్యతల స్వీకరణ సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంబురాలు

హైదరాబాద్: రేఖా గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి గారు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి , జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ & కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శిల్పారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందనడానికి ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు స్వీకరించడం గొప్ప ఉదాహరణ అని బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. ఒక మహిళకు సీఎంగా అవకాశం కల్పించడం ద్వారా నరేంద్ర మోదీ గారి పాలనలో మహిళా శక్తికి ప్రాధాన్యత మరోసారి నిరూపితమైంది అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నరేంద్ర మోదీ పాలనలో మహిళా సాధికారత దిశగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని శిల్పారెడ్డి వెల్లడించారు. నారీశక్తి వందన్ అధినియమం ద్వారా లోక్‌సభ, అసెంబ్లీల్లో 33% మహిళా రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు రూ. 35,000 కోట్లు కేటాయించడంతో పాటు ఉజ్వల యోజన 3.0 ద్వారా మరో 1 కోటి



మహిళలకు ఉచిత LPG కనెక్షన్లు అందించేలా నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. 1000 కొత్త మహిళా శక్తి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం అని శిల్పారెడ్డి తెలిపారు.

మోదీ ప్రభుత్వంలో మహిళా నాయకత్వానికి విశేష ప్రాధాన్యత ఉందని శిల్పారెడ్డి గుర్తుచేశారు. కేంద్ర కేబినెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పౌర సరఫరాల సహాయ మంత్రి శోభా కరంద్లాజే లాంటి మహిళా లీడర్లు బాధ్యతలు నిర్వహించడం గొప్ప విషయంగా ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే మహిళల అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని శిల్పా రెడ్డి స్పష్టం చేశారు. మహిళా సాధికారత, అభివృద్ధి, శక్తివంతమైన నాయ కత్వానికి భారతీయ జనతా పార్టీ నిజమైన ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.






## సెకీ ఒప్పందాలను బహిర్గతం చేయాల్సిందే

- నాడు టీడీపీ దానిని వ్యతిరేకించింది
- ఒప్పందాలపై టీడీపీ-వైసీపీల దారి ఒక్కటే
- ఒప్పందాలు అమలు జరిగితే ప్రజలపై లక్ష కోట్ల రూపాయలకు పైగా భారం
- ఏక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తో 25 ఏళ్ళ దీర్ఘకాలపు ఒప్పందాల కుదుర్చుకుంటున్నారు

విజయవాడ: రాష్ట్రంలో గత ప్రభుత్వ కాలంలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ నుండి 7000 మెగా వాట్ల విద్యుత్ కొనుగోళ్ళ నిమిత్తం సెకీతో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను బహిర్గతం చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక డిమాండు చేసింది.

ఈ ఒప్పందాలు అవినీతితో కూడినవని, ప్రజలపై భారాలు మోపేవిగా ఉన్నాయని అందువలన ఈ ఒప్పందాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదికతో సహా అనేకమంది డిమాండ్ చేస్తున్నారు. ఈ ఒప్పందాలను రద్దు చేసుకుంటే రు.2900 కోట్లు పెనాలిటీ చెల్లించాల్సివస్తుందని ప్రచారం జరుగుతున్నది. అదానీ కోసం ఈ ఒప్పందాలను రద్దు చేయకుండా, అమలు చేయటం కోసమే ఈ ప్రచారం చేస్తున్నారని విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక భావిస్తున్నది.

ఈ ఒప్పందాలు అమలు జరిగితే ప్రజలపై లక్ష కోట్ల రూపాయలకు పైగా భారం పడుతుందని కూడా ప్రచారం జరుగుతున్నది. ఈ రెండు ప్రచారాల ప్రకారం ఒప్పందాలు రద్దు చేసుకున్నా, రద్దు చేసుకోకపోయినా నష్టపోయేది వినియోగదారులే. అందువలన ఈ ఒప్పందాలలోని అంశాలు వినియోగదారులు తప్పని సరిగా తెలుసుకోవాలి. అందుకోసం ఈ ఒప్పందాలను ఆన్ లైన్లో ఉంచటం ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక డిమాండు చేస్తున్నది.

టెక్నికల్ అభివృద్ధి వలస సోలార్ మరియు విండ్ పవర్ ధరలు నానాటికి పడిపోతున్న నేపథ్యంలో విద్యుత్ ఒప్పందాలను 25 ఏళ్ళ దీర్ఘ కాలానికి కుదుర్చుకోవటం ద్వారా ఒకేధరను 25 ఏళ్ళ పాటు వినియోగదారులపై రుద్దుతున్నారు. గతంలో తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో 5.12.2014న ఆరోహి సోలార్ పవర్ కంపెనీతో యూనిట్ రు.5.63లకు 25 ఏళ్ళకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అదేరోజున ఎసిఎంఇ జైసల్మేర్ సోలార్ పవర్ కంపెనీతో కూడా యూనిట్ రు 5.63 లకు 25 ఏళ్ళకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

27.10.2016న యూనిట్ రు.4.50లకు సెకీతో 25 ఏళ్ళకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇవన్నీ తెలుగు దేశం హయాంలో కుదుర్చుకున్నవే. తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కూడా ఇదే వరవడిని కొనసాగించింది. వైఎస్ఆర్సిపి కాలంలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ సరఫరా చేసే విద్యుత్తు యూనిట్ రు.2.49లకు కొనటానికి సెకీతో 25 ఏళ్ళకు ఒప్పందం కుదుర్చుకున్నారు. టెక్నికల్ అభివృద్ధి వలన సోలార్ మరియు విండ్ పవర్ ధరలు నానాటికీ పడిపోతున్నాయనటానికి ఈ ఒప్పందాలే నిదర్శనం.

ఇప్పుడు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మరల ఏక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తో యూనిట్ సుమారుగా రు.4.89లకు కొనటానికి ఒప్పందం కుదుర్చుకొని, దాని ఆమోదం కోసం విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ముందుంచారు. తెలుగుదేశం హయాంలో దీర్ఘకాలపు ఒప్పందాలు కుదుర్చుకోవటం నష్టం అని వైఎస్ఆర్సిపి విమర్శించింది. వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే, మరల 25 ఏళ్ళ దీర్ఘకాలపు ఒప్పందాలను కుదుర్చుకున్నారు.

వైఎస్ఆర్సిపి హయాంలో దీర్ఘకాలపు ఒప్పందాలు కుదుర్చుకోవటం నష్టం అని తెలుగుదేశం విమర్శించింది. మరల తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఏక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తో 25 ఏళ్ళ దీర్ఘకాలపు ఒప్పందాల కుదుర్చుకుంటున్నారు. ఈ రెండు పార్టీలు ఒకరిని ఒకరు విమర్శించుకుంటూ మరల అదే పని చేస్తున్నారు. అసలు ఈ 25 ఏళ్ల దీర్ఘకాలిక ఒప్పందాలకు నిబంధనలు చేసింది కేంద్ర ప్రభుత్వం అన్న విషయాన్ని మరుగున పరుస్తున్నారు.

25 ఏళ్ళ దీర్ఘకాలపు ఒప్పందాల ద్వారా టెక్నికల్ అభివృద్ధి ఫలితాలను వినియోగదారులకు అందకుండా చేస్తున్నారు. ఒకవైపు విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గినా, 25 ఏళ్ళ పాటు వినియోగదారులు ఒప్పందంలో ఉన్న ధరలను చెల్లించాల్సిందే. అందువలన ఈ దీర్ఘకాలిక ఒప్పందాలు వినియోగదారులకు నష్టదాయకం. కావున టెక్నికల్ అభివృద్ధి ఫలితాలు వినియోగదారులకు అందటం కోసం దీర్ఘకాలిక ఒప్పందాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక డిమాండు చేస్తున్నది.

## విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు

- బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్నట్టు యూజీసీ కొత్త నిబంధనలు ఉన్నాయి
- రాష్ట్రాలు పాలన విభాగాలు కాదు దేశ పురోగతికి జీవనాడి
- తిరువనంతపురం జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తిరువనంతపురం: మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్న తరహాలో యు జి సి కొత్త నిబంధనలు ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రజల పక్షాన సమ్మేళనానికి హాజరైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ చర్చ ఎంతో విలువైనదిగా సీఎం రేవంత్ రెడ్డి భావించి, వారు ఈ సమ్మేళనానికి రాలేకపోయినప్పటికీ, రాష్ట్రాలు తమ సొంత విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో స్వయం ప్రతిపత్తి కోసం బలమైన వాదన వినిపించేందుకు నన్ను పంపారని డిప్యూటీ సీఎం తెలియజేశారు.

గురువారం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ ఉన్నత విద్య సమ్మేళనంలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ఈ సమ్మేళనం లో యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎం ముందుగా ప్రసంగించి.. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తు వైస్ ఛాన్సలర్ ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని వివరించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయని అన్నారు.

విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు ఇది ఉమ్మడి జాబితాలోని అంశం అన్నారు. ఆయా రాష్ట్రాలు వారి ప్రజలకు, వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటారని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదు అన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రము అందించలేదు అన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న అంశాన్ని చర్చలకు పరిమితం కాకుండా అంతా కలిసి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలి అన్నారు.

రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదు అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగ మించాల్సిన ప్రత్యేక సవాళ్లు ఆ రాష్ట్రాలకే తెలుస్తాయి అన్నారు. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేము, దానిని అవసరమైన చోట పెంపొందించాలి, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలి అన్నారు.

సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థం, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలి అన్నారు.రాష్ట్రాలు సహాయాన్ని అడగడం లేదు మన సరైన పాత్రను




నొక్కి చెబుతున్నామని అన్నారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందని వివరించారు.

విద్య అంటే మనసులను తెరవడానికి మార్గం, తలుపులు మూసి వేయడానికి కాదు, స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన ద్వారా మనకు మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా తెరిచి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని అన్నారు.

### అభివృద్ధికి మూల స్తంభం విద్య: డిప్యూటీ సీఎం

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం వివరించారు. దీంతోపాటు సహకార సమాఖ్య వ్యవస్థ, యుజిసి తాజా నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యావంతులుగా, చురుకుగా, సంఘటితంగా, ఆత్మవిశ్వాసంతో ఉండండి.. ఎప్పుడు వదిలి పెట్టొద్దు అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవన సూత్రాలను ఉదహరిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభించారు. అభివృద్ధికి విద్య మూలస్తంభంగా భావించి తెలంగాణ రాష్ట్రంలో విశాఖకు అత్యధిక ప్రాథమిక ఇచ్చినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపిస్తున్నట్టు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నిర్మిస్తున్నామని, పాఠశాల మొదలుపెడితే విశ్వవిద్యాలయం వరకు ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టినట్టు తెలిపారు.




సాంకేతిక కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, విద్యా రంగంలో డిజిటల్ తెలంగాణ కు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లో నిరంతరం అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సంస్థల ప్రభావాన్ని నిరూపిస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ నిరంతర విద్యా ప్రగతితో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ సగటు చూస్తే 28.4% గా ఉందని తెలిపారు.

విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలని తెలిపారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని' పేర్కొన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్ని డిప్యూటీ సీఎం సమ్మేళనంలో ఉదహరించారు.

యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ చాన్సలర్ ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకర అంశం అన్నారు.

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు.

బ్రూకింగ్స్ నివేదిక ప్రకారం భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యాసంస్థలు సగటున 690 మంది విద్యార్థులే ఉంటారు అయితే చైనాలో ఇది 16,000గా ఉంది అన్నారు. మూడు వేల మంది విద్యార్థుల నమోదు కనిష్ట ప్రామాణికంగా పెడితే అనేక ఉన్నత విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్, ఫండింగ్ పొందే అవకాశాలు కోల్పోతాయి అన్నారు. ఈ విధానం పెద్ద కార్పొరేట్ మరియు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుంది కానీ సంక్షేమ లక్ష్యంతో పని చేసే విద్య సంస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సంవత్సరానికి రెండు పరీక్షలు నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో మౌలిక సదుపాయాల కల్పన అదనపు బోధన సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది అన్నారు. దీనిని అమలు చేయాలంటే రాష్ట్రాలకు భారీగా ఆర్థిక వనరులు కేటాయించాలి అన్నారు. ఉన్నత విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున కేంద్రం రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలి అన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కలిసి నిజమైన సమాఖ్య ఆత్మకు రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదుపరి సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని తద్వారా రాష్ట్రాల తరఫున కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

భారత దేశ ప్రజాస్వామిక లక్షణమే వైవిధ్యం. ఈ ప్రాథమిక లక్షణాన్ని దెబ్బతీయకూడదని అన్నారు. సరైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం రాష్ట్రాలకు ఉంది, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సమ్మేళనం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సమ్మేళనలో కేరళ సీఎం. పినరయి విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025

## ఆలపాటిని ఘన విజయంతో గెలిపించాలి

- ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రకాశం జిల్లా డాక్టర్ నూకసాని బాలాజీ



గుంటూరు: పట్టణంలో ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర గారి కార్యాలయం నందు గుంటూరు తూర్పు నియోజకవర్గం చెందిన ఎమ్మెల్సీ ఎన్నికలపై ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధికి అంకితభావంతో కృషి చేసే ఆలపాటిని గ్రాడ్యుయేట్ ఓటర్లంతా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి ఆలపాటి గెలుపే గ్రాడ్యుయేట్స్ ధ్యేయమని డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతికి, విద్యావేత్తల ప్రయోజనాలకు కూటమి అభ్యర్థుల విజయమే కీలకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లు కూటమి అభ్యర్థి ఆలపాటికి మద్దతుగా నిలిచి, గెలుపునకు సహకరించాలని ఆయన కోరారు.




## సీబీఐ విచారణ చేసుకున్నా అభ్యంతరం లేదు

- కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు
- మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి
- రౌడీ షీట్ కూడా ఉంది : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

హైదరాబాద్: భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీ ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాం. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోంది. ఈ హాటీని బీ ఆర్ ఎస్ పార్టీ కి కేసీఆర్ కు హరీష్ రావు కు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గం. స్థానిక భూ వివాదం నేపథ్యం లో ఈ హత్య జరిగిందని ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదైంది.

కొందరి ఒత్తిడి తో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఈ హత్యపై సీబీ సీఐడి విచారణ ను కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. సీబీసీఐడీ కాదు సీబీఐ విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు. మేడిగడ్డ పై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారు. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నాం. మృతుడి పై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి రౌడీ షీట్ కూడా ఉంది. బీ ఆర్ ఎస్ పై నా పై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు పిర్యాదు కూడా చేశారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి కి మతి భ్రమించింది. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్ కు అలవాటు. బీ ఆర్ ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై కూడా కోమటి రెడ్డి నల్లగొండ మున్సిపల్ చైర్మన్ ను హత్య చేశారని ఆరోపించారు.

వేముల వీరేశం ఇపుడు కాంగ్రెస్ లోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు. ఆయన నోటికి మొక్కాలి. పోలీసులు నిస్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు మానుకుంటే మంచిది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి విషమం

హైదరాబాద్,మహానాడు:




జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గతకొద్ది రోజులుగా కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే, గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. గత నాలుగు రోజుల నుంచి ఆయన పరిస్థితి చాలా క్రిటికల్ గా ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## జగన్‌కు ఏం భద్రత తగ్గిందని వైసీపీ నేతలు గవర్నర్‌ను కలిశారు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ కు ఎలాంటి భద్రత తగ్గించలేదు
- ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదని తెలీదా?
- రూ.7వేలు ఎమ్మార్పీ ఫిక్స్ చేసిన జగన్ రెడ్డికి మిర్చి రైతులను కలిసే అర్హత ఉందా?
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి: జగన్‌కు ఏం భద్రత తగ్గిందని వైఎస్సార్సీపీ నేతలు గవర్నర్ ను కలిశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్‌కు ఎలాంటి భద్రత తగ్గించలేదని తెలిపారు. ముఖ్య మంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం కూడా తెలియదా అని మండిపడ్డారు.

ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఎప్పుడూ లేనంత అధ్వానంగా పరిపాలన చేశారని వైసీపీ పాలనను విమర్శించారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళు కట్టిన రోజులు, ఎమ్మెల్యేని దాడికి పంపిన రోజులు గుర్తుకు రాలేదా అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిలదీశారు. 7 వేల రూపాయల ఎంఎస్పీ ఫిక్స్ చేసిన జగన్ కు మిర్చి రైతుల వద్దకు వెళ్లే అర్హత ఉందా అని మండిపడ్డారు.

ప్రజలు 11 సీట్లు ఇచ్చి సంవత్సరమైనా జగన్ బుద్ధి మారలేదు అన్నారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో 11 కూడా రావని అన్నారు. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనుకోవటం మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు.



ఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్లో నిర్వహించిన ఎన్డీఏ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# మాట నిలబెట్టుకున్న లోకేష్

- రాజకీయాలకు అతీతంగా విసిల నియామకం
- ప్రతిభకు ప్రాధాన్యం

మంగళగిరి,మహానాడు:

ప్రతిభకు ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ఉపకులపతులను నియమించింది. రాష్ట్ర చరిత్రలో మొదటిసారి ఎస్టీ ఎరుకల వర్గానికి చెందిన మహిళ ప్రసన్నశ్రీని రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ వర్సిటీ వీసీగా ఎంపిక చేసింది. భర్తీలో పైరవీలు, సిఫారసులకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా ప్రతిభావంతులకే అవకాశమిచ్చింది.

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది. గతంలో రాజకీయ నేపథ్యం, సిఫారసులున్న వారే ఎక్కువగా వీసీలుగా ఎంపికయ్యేవారు. ఈసారి ఎలాంటి రాజకీయ వాసనలు లేకుండా సమర్థులైన విద్యారంగ నిపుణులను గుర్తించి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యమిచ్చింది. ...

### లోకేష్ శ్రమ...మారనున్న యూనివర్సిటీల రూపురేఖలు

విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల ఎంపిక కోసం దాదాపు ఆరు నెలలపాటు మంత్రి నారా లోకేష్ కసరత్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని 17 వర్సిటీల వీసీలు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. ఈ స్థానాల భర్తీ కోసం ప్రభుత్వం ఇటీవల ప్రకటన విడుదల చేసింది. అన్నింటికి కలిపి 2వేల దరఖాస్తులు రాగా..., 512 మందికిపైగా అభ్యర్థులు పోటీ పడ్డారు. వీటన్నింటిని వడపోసి మొదటి విడతగా తొమ్మిది వీసీ పోస్టులను భర్తీ చేస్తూ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. వీరిలో నలుగురు ఇంజినీరింగ్, ముగ్గురు సైన్స్, ఇద్దరు సోషల్ సైన్స్ విభాగాల్లో ఆచార్యులు, నిపుణులు ఉన్నారు.

సామాజిక వర్గాల వారీగా చూస్తే నలుగురు ఓసీలు, ముగ్గురు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అంతరిస్తున్న గిరిజన భాషలను కాపాడేందుకు ఆదికవి నన్నయ వర్సిటీ వీసీగా నియమితురాలైన ప్రసన్నశ్రీ కృషి చేశారు. గిరిజనుల్లోని భగత, గదబ, కొలామి తదితర తెగల భాషలకు ఆమె లిపి రూపొందించారు. ఈ లిపులకు గూగుల్ సైతం వెబ్‌సైట్‌లో ప్రత్యేక ప్రాధాన్యమిచ్చింది. అంతరిస్తున్న భాషల అట్లాస్‌ను రూపొందించిన భారతీయురాలిగా ఎన్‌డీజడ్ ఆల్ఫాబెట్ అట్లాస్ తయారుచేసి ఆమె గుర్తింపు పొందారు. ఎస్టీ ఎరుకల వర్గానికి చెందిన ఈ నిత్య పరిశోధకురాలికి వీసీ పదవి లభించింది.

త్వరలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఐఐటీ ఖరగ్‌పూర్ గణితం ఆచార్యులు, ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ నియమితులయ్యారు. ఉన్నత విద్యలో అమెరికా-ఇండియా భాగస్వామ్యంపై పని చేసిన అనుభవమున్న నిట్ వరంగల్ ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్‌ను జేఎన్‌టీయూ కాకినాడ వీసీగా నియమించింది. లైఫ్ సైన్స్, బయోటెక్నాలజీల్లో పీహెచ్‌డీ, న్యూరోసైన్స్‌పై పరిశోధించిన ఎస్సీ వర్గానికి చెందిన ఫణితి ప్రకాశ్‌బాబును యోగి వేమన వర్సిటీ ఉపకులపతిగా ఎంపిక చేసింది.



### అనేక సమావేశాలు... వీసీల ఎంపిక కోసం లోకేష్ సుదీర్ఘ కసరత్తు

ఆంధ్ర వర్సిటీ వీసీ జీపీ రాజశేఖర్ స్వస్థలం విశాఖపట్నం సింహాచలం, హైదరాబాద్ కేంద్రీయ వర్సిటీలో పీహెచ్‌డీ, ఏయూలో ఎమ్మెస్సీ చేసారు. ప్రొఫెసర్‌గా 27 ఏళ్లు అనుభవం ఉంది. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 14 ఏళ్లు బోధన చేసారు. 16కుపైగా అవార్డులు అందుకున్నారు. అప్పట్లో రాష్ట్రపతి అబ్దుల్‌కలాం నుంచి 'యంగ్ సైంటిస్ట్', 2023లో వరంగల్ నిట్‌లో నేషనల్ మ్యాథమెటీషియన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు అందుకున్నారు. వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో 112 పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి.

జేఎన్‌టీయూ కాకినాడ వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ స్వస్థలం బాపట్ల, వరంగల్ నిట్ నుంచి ఎంటెక్, పీహెచ్‌డీ చేసారు. 17 ఏళ్లు ప్రొఫెసర్/సైంటిస్టు, అమెరికా-ఇండియా ఉన్నత విద్య సమన్వయం అనుభవం కలిగిన వున్నారు. 2012లో గవర్నర్ సిల్వర్ మెడల్. 2011లో డాడ్ ఫెలోషిప్ అవార్డులు అందుకున్నారు. ఆదికవి నన్నయ వీసీ ప్రసన్నశ్రీ స్వస్థలం విజయవాడ సీతానగరం, సర్దార్ పటేల్ మహావిద్యాలయలో పీహెచ్‌డీ చేసారు. 37 ఏళ్లకుపైగా బోధన అనుభవం కలిగి ఉన్నారు.

ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఆంగ్ల విభాగాధిపతిగ పని చేసారు. ఇప్పటివరకు 40కిపైగా అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. 2021లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి నారీశక్తి పురస్కారం అందుకున్నారు. 125 పరిశోధన వ్యా... ప్రచురితమయ్యాయి. కృష్ణా వర్సిటీ వీసీ కూన రామ్‌జీ స్వస్థలం శ్రీకాకుళం పొందూరు మండలం పెనుబరి, ఐఐటీ రూర్కీలో పీహెచ్‌డీ చేసారు. 23 ఏళ్లుగా ఏయూలో బోధన అనుభవం కలిగివున్నారు. బీఆర్ అంబేద్కర్ వర్సిటీ వీసీ, ఆచార్య నాగార్జున వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ సేవలందించారు. 300కుపైగా పరిశోధన పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో నానో టెక్నాలజీపై పరిశోధన చేసారు.

### మెరిట్ ఉంటేనే అవకాశం.. వచ్చిన అప్లికేషన్స్ లో ది బెస్ట్ అభ్యర్థులను ఎంపిక చేసిన లోకేష్

విక్రమ సింహపురి వీసీ అల్లం శ్రీనివాసరావు ది కర్నూలు స్వస్థలం అయన శ్రీవేంకటేశ్వర వర్సిటీలో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ చేశారు. బోధనలో 13 ఏళ్లు అనుభవం ఉంది. 2023, 2024లలో ఎర్లీ రీసెర్చ్ ఇంపాక్ట్, ఇంపాక్ట్ అవార్డులు పొందారు. శ్రీపద్మావతి మహిళ వర్సిటీ వీసీ వి.ఉమ, స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి ఆమె అభివృద్ధి పరిశోధనలో పీహెచ్‌డీ చేసారు. 23 ఏళ్లు ప్రొఫెసర్ గా అనుభవం కలిగి వున్నారు. 1989లో కామన్‌వెల్త్ అకడమిక్ స్టాఫ్ స్కాలర్‌షిప్, 2022లో విద్యలో విశిష్ట సేవ అవార్డు పొందారు. జేఎన్‌టీయూ అనంతపురం వీసీ సుదర్శన రావు, స్వస్థలం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ అయన విద్యార్హతలు ఐఐటీ బాంబేలో పీహెచ్‌డీ చేసారు.

39 ఏళ్లుగా బోధన చేస్తున్నారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే కాంక్రీట్‌లో బ్యాక్టీరియాను కలపడం వల్ల లీకులు అరికట్టవచ్చని చేసిన ప్రయోగానికి పేటెంట్, మరో రెండు పేటెంట్లు లభించాయి. యూకేలోని కేంబ్రిడ్జి ప్రెస్ నుంచి 2008లో ఇంటర్నేషనల్ ఇంజినీర్ ఆఫ్ ది ఇయర్, 2015లో సర్దార్ పటేల్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్, 2016లో గ్లోబల్ టీచర్ రోల్‌మోడల్ అవార్డు లభించాయి.యోగివేమన వర్సిటీ వీసీ ఫణితి ప్రకాశ్‌బాబు, స్వస్థలం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట. అయన విద్యార్హతలు పీహెచ్‌డీ బోధనలో 31 ఏళ్లు అనుభవం ఉంది. 2022లో రాయల్ సొసైటీ ఆఫ్ బయోలజీ, అసోసియేషన్ బయోటెక్నాలజీ-ఫార్మసీ ఫెలోస్, బీపీ పాండే మెమోరియల్ ఓరియంటేషన్ అవార్డు-2009 పొందారు.

### ర్యాంకింగ్స్ మెరుగు పరచడం... క్వాలిటీ రీసెర్చ్, జాబ్ రెడీ యూత్ లక్ష్యంగా యూనివర్సిటీల ప్రక్షాళనకు నాంది పలికిన లోకేష్

రాయలసీమ వర్సిటీ వీసీ వి.వెంకటబసవరావు, స్వస్థలం గుంటూరు జిల్లా మంగళగిరి ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పీహెచ్‌డీ, ఏయూలో ఎంటెక్ చేసారు. బోధనలో 29 ఏళ్లు, పరిశ్రమలో నాలుగేళ్లు అనుభవం ఉంది. యువ శాస్త్రవేత్త, 2009లో హిందూస్థాన్ లివర్ అవుట్‌స్టాండింగ్ కెమికల్ ఇంజినీర్ అవార్డు పొందారు.

# కేంద్ర మంత్రికి సీఎం లేఖ ఒక పెద్ద బోగస్

- 'నాఫెడ్'కు లేఖ రాసిన సీఎం మిర్చి రైతులను వంచించారు
- గతంలో ఏనాడూ నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరగలేదు
- చిత్తశుద్ధి ఉంటే ఎంఐఎస్ ద్వారా ఆదుకోవాలని కోరేవారు
- అసలు మిర్చి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశం సీఎంకు లేదు
- ఉద్యాన శాఖ అధికారులిచ్చిన రిపోర్టును పట్టించుకోలేదు
- నెల్లూరులోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు: గతంలో ఏనాడూ నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోళ్లు జరపకపోయినా మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ నాఫెడ్‌కి బోగస్ లేఖ రాసిన సీఎం చంద్రబాబు, మరోసారి రైతులను దారుణంగా వంచించారని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

మిర్చి రైతులపై సీఎం చంద్రబాబుకు నిజంఆ చిత్తశుద్ధి ఉంటే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం (ఎంఐఎస్)లో రైతులను ఆదుకోవాలని కోరేవారని ఆయన వెల్లడించారు. రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి సీఎంకు లేదు కాబట్టే, ఉద్యాన శాఖ అధికారులు చెప్పిన రూ.3,480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ గురించి పట్టించుకోలేదని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారన్న ఆయన, జగన్ పర్యటనలను అడ్డుకునే ఉద్దేశంతోనే, గుంటూరు మిర్చి యార్డు సందర్శనలో ఏ మాత్రం



భద్రత కల్పించలేదని అన్నారు. జగన్ పర్యటనతోనే రైతుల సమస్యలపై ప్రభుత్వంలో చలనం మొదలైందని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు.

టీడీపీ కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర దక్కడం లేదు. ఒకవైపు దిగుబడులు పడిపోయి, మరోవైపు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర టీడీపీ నాయకులకు నా ఓపెన్ ఛాలెంజ్. మీరు నేరుగా మిర్చి యార్డుకు వెళ్లి రైతుల సమస్యల గురించి అడిగి రాగలరా?గతంలో ఎప్పుడూ నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయడం జరగలేదు. మరి అలాంటప్పుడు మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి, నాఫెడ్‌కు చంద్రబాబు లేఖలు రాయడం మిర్చి రైతులను మోసం చేయడం కాదా?.

మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ఉద్యానవన శాఖ అధికారులిచ్చిన నివేదికలో, క్వింటాలుకు రూ.11,600 చొప్పున మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద ఇస్తూ కనీసం 25 శాతం పంటను కొనుగోలు చేయాలని, ఇందుకోసం రూ.3,480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవుతుందని చెప్పారు. ఆ మొత్తం భరించడానికి ఇష్టపడని సీఎం చంద్రబాబు, ఆ ప్రతిపాదనను పూర్తిగా పక్కనపెట్టిన మాట వాస్తవం కాదా? మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద కాకుండా మార్కెట్ ప్రైస్ సపోర్ట్ కింద నాఫెడ్ తరపున కొనుగోలు చేయాలని లేఖ రాయడం చేతులు దులిపేసుకోవమే. చంద్రబాబు కేంద్ర మంత్రికి రాసిన లేఖ ప్రకారం చూసినా గత మా ప్రభుత్వంలో రైతుకు రూ.20 వేలకు తగ్గకుండా మద్దతు ధర లభించింది. ఒకవేళ గతం కంటే ఎక్కువ ధరకు మిర్చి కొనుగోలు చేసి ఉంటే, దావోస్‌లో మాట్లాడి నేనే చేయించానని చంద్రబాబు ప్రచారం చేసుకునే వాడు. ఈ-క్రాప్ గాలికొదిలేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా ఎత్తివేశారు.

గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో కేవలం మిర్చి పంటకే కాదు.. పసుపు, పత్తి, అరటి, ఉల్లి, పెసర, మినుము పంటలకు మద్దతు ధర కల్పించాం. కానీ నేడు చంద్రబాబు ఇస్తామన్నవి ఇవ్వకపోగా, గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు కూడా లేకుండా చేశారని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు.

## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత

- న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి: రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ప్రణాళికాబద్ధమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో మంత్రి ఫరూక్ ను వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆఫీయా, షేక్ ఖాజా తో పాటు పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన పలు అంశాలు, వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి బోర్డు సభ్యులతో మంత్రి చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడంపై ఒక ప్రణాళికబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేసి మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మంత్రి అన్నారు.అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ



డంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయనపై మూడు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్, బేగంబజార్ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025

## పారదర్శకంగా పింఛన్ల తనిఖీ

- ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో దివ్యాంగుల పింఛన్ల తనిఖీ ఎంతో పారదర్శకంగా జరుగుతోందని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సచివాలయం పబ్లిసిటీ సెల్లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు ఎనిమిది లక్షల దివ్యాంగులకు సామాజిక భద్రతా పింఛన్లు




పంపిణీ అవుతోందని, ఇందులో ఇప్పటి వరకూ 1.20 లక్షల పింఛన్ల తనిఖీ పూర్తి అయినట్టు తెలిపారు.

గతంలోని నియమ నిబంధల ప్రకారమే తనిఖీ జరుగుతోందని, అర్హులైన ఏ ఒక్కరికీ ఎటువంటి అన్యాయం జరగదన్నారు. ఒక జోన్ లోని వైద్యులు మరో జోన్‌లో ఈ తనిఖీని ఎంతో పారదర్శకంగా చేస్తున్నారని చెప్పారు. ఎంఎస్ఎంఈ సర్వే కూడా ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటి వరకూ 50 శాతం మేర సర్వే పూర్తయిందని, ఈ సర్వేకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుది గడువు నిర్ణయించారని, మార్చి 15 కల్లా ఈ సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు.

## ప్రజలు తిరస్కరించినా మీకు బుద్ధి రాలేదు

- ఎక్స్ వేదికగా జగన్‌పై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం



**విజయవాడ:** వంద ఎలుకలు తిన్న పిల్లి ప్రాయశ్చిత్తం కోసం కాశీ యాత్రకు వెళ్లినట్టుంది వైఎస్ ఆర్ సిపి నేత జగన్ రెడ్డి వ్యవహారశైలి. ప్రభుత్వం మందుల సరఫరా దారులకు వెయ్యి కోట్లకు పైగా బకాయిలు పెట్టి వెళితే కూటమి ప్రభుత్వం చెల్లించిందన్న విషయం తెలీదా ? బకాయిలు పెట్టి, మందుల సరఫరాను ఆపి, పేదల ఆరోగ్యంతో ఆడుకున్నది వైఎస్ ఆర్ పార్టీ.. ప్రభుత్వం కాదా?

మీరు గతంలో కమిషన్లకు పరిమితమైతే, అప్పులు చెల్లించి, పరిస్థితుల్ని చక్కదిద్ది ఇవాళ సంక్రమంగా మందుల్ని సరఫరా చేసి పేదల్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రజారోగ్యం పట్ల మీకు చిత్తశుద్ధి లేనందునే ప్రజలు దారుణంగా తిరస్కరించాక కూడా మీకు బుద్ధి రాలేదు. అసత్య ప్రచారాలు మాని ప్రజలు అలాంటి తీర్పు ఎందుకిచ్చారో ఆత్మ విమర్శ చేసుకోండి. ఇప్పటికైనా భాద్యతాయుతంగా నడుచుకోండి.

## ఫామ్ హౌస్‌లో కూర్చొని పెన్ను, పేపర్‌తో గీస్తే గ్రాఫ్ పడిపోతుందా?

**నిజామాబాద్:** "తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసింది. ఉద్యమ నేతగా మాత్రమే ఆయనను గౌరవిస్తా. కేసీఆర్ చెప్పినంత మాత్రాన తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా? ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారు



. మా గ్రాఫ్ ఎలా పడుతుంది? ఫామ్ హౌస్‌లో కూర్చొని పెన్ను, పేపర్‌తో గీస్తే గ్రాఫ్ పడిపోతుందా " అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ గ్రాఫ్ మొత్తం నేలమట్టమై ఫామ్ హౌస్‌కు పరిమితమైందని విమర్శించారు.

కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే మంచిదని హితవు పలికారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే బలం లేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని.. ఏడాది పాలనలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రుణమాఫీతో సహా పలు కీలక హామీలను నెరవేరుస్తుంటే గ్రాఫ్ ఎలా పడిపోతుందో చెప్పాలన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని, తండ్రీకొడుకులు మాత్రమే పార్టీలో ఉంటారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## విధుల పట్ల ఇఎస్ఐ వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే వేటు!

- అలసత్వం వల్లే రాజమహేంద్రవరం ఇ.ఎస్.ఐ. డాక్టర్ల, సిబ్బంది సస్పెన్షన్
- ప్రతి జిల్లా కేంద్రంలోనూ డిస్పెన్సరీ పెట్టే యోచనలోనున్న ప్రభుత్వం
- ఏడాది కాలంలో ఐ.పి. హెూల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది లక్ష్యం
- విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్
- రాష్ట్ర కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**అమరావతి, మహానాడు:** కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతోనే ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులు ఉన్నాయని, ఆ లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బందిని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ఇ, న్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు.

రాజమహేంద్రవరం ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని స్వయంగా గమనించిన తదుపరే ఐదుగురు వైద్యులను, నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఓపీ గరిష్ఠంగా 50 కూడా లేదని, అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓపీ 170 కి పెరిగిందనే విషయాన్ని స్పష్టం చేశారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి వైద్యులు విధుల ప్లట ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఆ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు రోగులకు అందుతున్నాయన్నారు. అక్కడ ఓ.పి. దాదాపు 350 దాకా ఉందన్నారు.

గత ప్రభుత్వం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాకినాడ ఇ.ఎస్.ఇ. ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 78 డిస్పెన్సరీలకు అదనంగా మరో 18 డిస్పెన్సరీలను కూటమి ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. ఏడాది కాలంలో ఐ.పి. హెూల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం తొమ్మిది మాసాల వ్యవధిలోనే అమరావతిలో 500 పడకల ఇ.ఎస్.ఐ. సెకండరీ కేర్ ఆసుపత్రితో పాటు ఇ.ఎస్.ఐ. మెడికల్ కళాశాలను, 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇ.ఎస్.ఐ.సి. డైరెక్టర్ జనరల్ కు పంపించినట్టు తెలిపారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకల సామ ర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు. తద్వారా 97 రెగ్యులర్ పోస్టులు, 94 అవుట్సోర్సింగ్ పోస్టులు మంజూరు చేశామని, కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఇ.ఎస్.ఐ. సంచాలకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఇంట్లో ప్రెస్‌మీట్‌లొద్దు... అసెంబ్లీకి వెళ్ళండి

- వైసీపీకి ఏపీసీసీ చీఫ్ షర్మిల హితవు

**విజయవాడ, మహానాడు:** అయిదేళ్ళుగా ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో.. పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నది ఎవరో...రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. అయిదేళ్ళు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారు. ప్రజల సంపదను ప్యాలెస్ కి మళ్లించుకున్నారని ఆమె ఆరోపించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. అయిదేళ్ళు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారు. పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారు.

151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారు. చివరికి ప్రతిపక్ష హెూదా లేకుండా బుద్ధి చెప్పారు. మిర్చి రైతుల కష్టాలపై మీకంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది కాంగ్రెస్




పార్టీ. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రం నుంచి వెంటనే నిధులు తేవాలని అడిగింది కాంగ్రెస్ పార్టీ. సూపర్ సిక్స్ లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలు వెంటనే అందించాలని కోరింది కాంగ్రెస్ పార్టీ. ప్రతి నెల కూటమి హామీలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్ళే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్ళాలని డిమాండ్ చేశాం.

రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని అడిగాం. చంద్రబాబు సూపర్ సిక్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ అసెంబ్లీకి వెళ్ళాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదం. సమాధానం చెప్పలేక దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనం. మళ్ళీ వైసీపీని అడుగుతున్నాం. అసెంబ్లీకి వెళ్ళే అంశంపై మీ పాలసీ ఏంటో చెప్పండి. అసెంబ్లీకి వెళ్ళకపోతే వెంటనే రాజీనామాలు ప్రకటించండి. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్ లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసింది. దమ్మంటే మా ప్రశ్నలకు సమాధానం చెప్పండి.

## రైతు ద్రోహి జగన్ రెడ్డి!

- వైసీపీ పాలనలో మిర్చి యార్డులో రూ.2000 కోట్లకు పైగా అవినీతి
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాం
- విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు
- గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ వెల్లడి

**మంగళగిరి, మహానాడు:** మిర్చి రైతులను నట్టేట ముంచిన రైతు ద్రోహి జగన్ రెడ్డి అని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మండిపడ్డారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "జగన్ రెడ్డి పాలనలో మిర్చి యార్డులోని జరిగిన అవినీతి, అక్రమాలు, అరాచకాల మీద సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. దాదాపు రూ.2000 కోట్లకు పైగా అవినీతి జరిగింది.. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించిన ఆయన విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారని మన్నవ తెలిపారు.

విజిలెన్స్ ప్రాథమిక విచారణలో భాగంగా రూ.350 కోట్ల అవినీతి జరిగినట్టు కూడా అధారాలు సేకరించారు. ఈ రూ.350 కోట్లు మాత్రమే కాదు.. ఇంకా అవినీతి వెలుగు చూడాల్సి ఉంది. మిర్చి యార్డులో ప్రతి ఏటా రూ.20,000 కోట్ల వ్యాపారం లావాదేవీలు జరుగుతాయి. దానికి 1శాతం సెస్సు వ్యాపారులు చెల్లించాల్సిన ఉంది. దాని ద్వారా ఏడాదికి రూ.200 కోట్లు అంటే ఐదేళ్లలో రూ. 1000 కోట్లు రావాలి.. జీఎస్టీ ద్వారా మరోక రూ.2000 కోట్లు రావాలి.. ఇందులో సగం మాత్రమే మిర్చి యార్డులో జమ అయింది. మిగతా మొత్తం కూడా అక్కడ ఉన్న వైసీపీ నాయకులు, అధికారులు స్వాహా చేశారు. అదే కాకుండా 400 లైసెన్సులు రిన్యూవల్ చేస్తే ఒక్కోక్క దానికి రూ.50,000 నుంచి లక్ష వరకు వసూలు చేశారు. 160 లైసెన్సులను ఒక పేరు నుంచి మరో పేరుకు బదిలీ చేసేందుకు.. ఒక్కోక్క లైసెన్సు నుంచి రూ.10 లక్షలు వసూలు చేశారు.

వైసీపీ సానుభూతిపరులు వ్యాపారులు ఎవరైతే ఉన్నారో.. వారు రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్లు వరకు ఎగనామం పెట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత వారిపై చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. వాస్తవానికి 2019-20, 2020-21, 2021-22లో ధరలు ఎంత ఉన్నాయి.. ఇప్పటి ధరలు ఎంత ఉన్నాయి.. ఆయన రూ.20,000లు ఉన్నాయన్నారు.. కానీ, అంత లేదు.. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ట్వీంటల్ రూ.7000 ఎంఎస్‌పీ (మినిమం సపోర్ట్ ప్రైస్)గా నిర్ధారించి మిర్చి యార్డులో బోర్డు కూడా పెట్టించారు. మరి ఆయన అంటున్న రూ.20,000లు కేవలం ఒక్క ఏడాది మాత్రమే కొనుగోలు జరిగాయి. ఈ విధంగా జగన్ రెడ్డి మిర్చి యార్డులో మాట్లాడినవి అన్ని కూడా పచ్చి అబద్దాలు.. ముందు అక్కడ జరిగిన అవినీతి మీద మాట్లాడాల్సిన బాధ్యత జగన్ రెడ్డి మీద ఉంది. ఎందుకంటే.. తన పార్టీకి చెందిన నాయకులే ప్రధానంగా ఈ అవినీతికి పాల్పడ్డారు.

2017లో నేను చైర్మన్‌గా ఉన్నప్పుడు రూ.6000 నుంచి రూ.8000 ధర పలుకుతున్నప్పుడు.. ఈ ధర చాలదు.. మనం మద్దతు ధర ప్రకటించాలి.. రైతాంగానికి బోనస్ ఇవ్వాలని చెప్పి అప్పటి సీఎం చంద్రబాబు రూ.129 కోట్లు విడుదల చేసి.. దాదాపుగా 56,000 మంది రైతులను అదుకున్నారు. సుమారు 87వేల మెట్రిక్ టన్నుల మిర్చిని ఆ రోజు



కొనుగోలు చేశాం. అంటే ఒక్కోక్క రైతుకు రూ.30,000 లబ్ధి చేకూరే విధంగా చంద్రబాబు కృషి చేశారు. జగన్ రెడ్డి... తన ఐదేళ్ల కాలంలో ఏ పంటకి అయిన బోనస్ ప్రకటించావా..? మీకు అసలు ఎంఎస్‌పీనే ఎంత ప్రకటించాలో కూడా కనీస అవగాహన లేదు.. అంతే కాకుండా ఏ పంట పట్ల కూడా అవగాహన లేదు.

మిర్చి యార్డుకు వచ్చి ఉక్కిరిబిక్కిరి అయ్యావ్.. ఇంకా అరగంట గానుక అలస్యం అయితే నువ్వు రైతులను పరామర్శించడం కాదు.. రైతులు నిన్ను పరామర్శించే స్థాయికి పరిస్థితి వచ్చేది. ఏ పంట ఎలా పండింది.. ఏ పంట ఎక్కడ పండుతుంది.. ఎంత ఖర్చు అవుతుంది.. ఎంత పెట్టుబడి పెట్టాలి.. కనీస అవగాహన లేదు మీకు.. అలాంటి మిర్చి యార్డులోకి వచ్చి రైతులను పరామర్శ పేరుతో వచ్చి రైతులపై దండయాత్ర చేసినట్టు ఉంది.. రైతులను వైసీపీ గుండాలు, అక్కడికి వచ్చినటువంటి కిరాయి గుండాలు, రౌడీలు, చుట్టుపక్కలు ఉన్న సంఘ విద్రోహ శక్తులు అన్ని కూడా అక్కడికి చేరుకుని రైతులపై దాడులు చేశారు..

రైతుల మిర్చి టిక్కిలు ఎత్తుకువెళ్లారు. అక్కడ ఉన్న రైతులకు ఏ మాత్రం సహాయ పడకపోగా.. అక్కడికి వచ్చి.. అక్కడ ఉన్న వ్యాపార లావాదేవీలను గానీ, అమ్మాకాలను గానీ, అక్కడకు వస్తున్న సరుకును అంత కూడా నానా హంగామా చేశారు. రాజకీయ లబ్ధి కోసం, సీఎం చంద్రబాబు మీద, ప్రభుత్వం మీద బురద జల్లేందుకు వచ్చినట్టు ఉంది తప్పితే రైతులకు ఏ మాత్రం మేలు చేసేందుకు వచ్చినట్టు అయితే లేదు.. నిజంగా రైతులకు మేలు చేయలంటే అసెంబ్లీ వేదికగా ఉందని సుబ్బారావు విమర్శించారు.

వచ్చే 24 నుంచి శాసనసభ సమావేశాలు మొదలు అవుతున్నాయి. అక్కడికి వెళ్లి రైతు సమస్యలపైన, ప్రజా సమస్యలపైన మీ వాణి వినిపించు.. నీ అక్కడ గట్టిగా నిలబడు.. అక్కడ మాట్లాడు.. అక్కడ మాట్లాడకుండా పులివెందుల ప్రజలు ఎమ్మెల్యే అసెంబ్లీకి పంపిస్తే.. అసెంబ్లీలో మాట్లాడు.. నువ్వు మిర్చి యార్డుకు వచ్చి మాట్లాడితే కేవలం రాజకీయ లబ్ధ కోసమే కానీ, ఏ మాత్రం కూడా రైతాంగానికి మేలు చేద్దామని ఆలోచనే లేదు.. గత ఐదేళ్ల పాలనలో ఎక్కడ కూడా మాట్లాడిన దాఖలలు లేవు.

2019-2022 మధ్య కాలంలో ధరలు పూర్తిగా పడిపోయాయి.. ఆ రోజు మీరు మిర్చి యార్డును సందర్శించారా..? కనీసం ఒక్క మాట అయిన మాట్లాడావా..? అలాంటిది ఇప్పుడు మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిది.? ఈ విధంగా అవినీతిపరులను, దొంగలను, దోపిడిదారులను నువ్వు ప్రోత్సాహస్తూ వారిని రైతుల మీద పంపి దోచుకుంటూ మొసలి కన్నీరు కార్చుతున్నావు అని అన్నారు.

## ఆ ముగ్గురు సేవలు అనవసరం

- ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి

**అమరావతి, మహానాడు:** ఏపీ ఫైబర్ నెట్‌కు 78 వేల కి.మీ. ఆప్టికల్ కేబుల్ ఉంది. ఫైబర్ నెట్‌కు ప్రతీ రోజు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దినేష్ కుమార్ ఆగస్టులో చార్జ్ తీసుకున్నారు.. ఒక్క రోజు కూడా ఫైబర్ నెట్ పై ఫోకస్ చేయలేదని ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు



ఆయన గురువారం విలేఖర్లతో మాట్లాడారు. ఆయన గత అధికారులతో కుమ్మక్కు అయ్యారా అన్న సందేహం వస్తోంది.. మా ప్రభుత్వం వచ్చాక ఫైబర్ నెట్ కు ఒక్క రూపాయి రాలేదు. ఒక్క కొత్త కనెక్షన్ ఇవ్వలేదు.. ముగ్గురు అధికారులకు నోటీస్ పిరియడ్ ఇవ్వాలి.. సత్యరామ భరద్వాజ(చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్), సురేష్ (బిజినెస్ హెడ్), శశాంక్ హైదర్ ఖాన్(ప్రొక్యూర్ మెంట్ ఆఫీసర్) ముగ్గురు అధికారుల సేవలు ఫైబర్ నెట్ కు అవసరం లేదు.

గతంలో తొలగించిన వారిని ఇంత వరకు విధుల నుంచి టెర్మినేట్ చేయలేదు..కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆదేశాలు అమలు చేయడానికి అధికారులకు ఉన్న అభ్యంతరం ఏంటి? అని ఆయన ప్రశించారు. ఫైబర్ నెట్ లో జీఎస్టీ సమస్య వచ్చింది.. గత నెలలో మాకు రూ.377 కోట్ల జరిమానా విధించారు. ఫైబర్ నెట్ సంస్థ ఇప్పటికే కష్టాల్లో ఉంది.



## ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం!

- మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సమయం దగ్గర పడటంతో మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు కూటమి అభ్యర్థి ఆలపాటికి మద్ధతుగా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం ఆయన పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు.. ఇతర సిబ్బందిని కలిసి కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనా విజయాలు వివరించి వారి ఓట్లు అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో అవసరమని, గత పాలకుల విచ్చల విడితనం.. విధ్వంసపాలనతో అంధకారంగా మారిన ప్రజల భవిష్యత్‌ను, రాష్ట్ర ప్రగతిని పునర్నించే బాధ్యతను చంద్రబాబు తన భుజస్కందాలపై వేసుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీ కట్టబెట్టి ఆ బాధ్యతను నెరవేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేనా ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్, టీడీపీ, జనసేనా, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా నీకోసం నేను

అక్షరం నిన్ను ఓదారుస్తుందంటే
ముప్పూటలా అక్షర భోజనం
నేను తినిపిస్తానన్నా !
కవిత్వం నిన్ను సేదదీరుస్తుందంటే
దివారాత్రులూ కవితాసత్రం
నేను నిర్మిస్తానన్నా !

వ్యవసాయం గాలిలో దీపమై
జీవితంలో అప్పుల భారమై
ఎగతాళి చేస్తుండడం నిజమేఅయినా
చెమటనే చమురుని చేసి
బతుకుదివ్వెను వెలిగిస్తున్నోడివి
నువ్వారిపోతానంటే
నీ కుటుంబమేమైపోవాలి ?
వాళ్ళ బతుకులేమైపోవాలి ?

ఏరువాక సాగలేదని
జీవన నౌక ముంచేస్తామా !?
గిట్టుబాటు కాలేదని
కట్టెగా కాలిపోతామా !?
చితికిపోయామనిజి
చితిని పేర్చుకుంటామా !?

సాలెపురుగుని చూడు
గూడుకట్టుకోడానికి ఎన్నిసార్లు కిందపడుతుందో
గొంగళిపురుగుని చూడు
సీతాకోకగా ఎగరడానికి ఎంత తపస్సు చేస్తుందో
చిన్న చీమను చూడు
పుట్టపేర్చడానికి ఎంత బరువుని మోస్తుందో !

అల్పజీవులకే ఆత్మస్థైర్యం ఉన్నప్పుడు
అన్నీతెలిసిన మనం
బతుకుల్ని అంతం చేసుకుంటామా ?!
రైతన్నాజి
ఒక్క అడుగు వెనక్కెయ్యి



పది అడుగులు ముందుకు పడతాయి
నీ ఒక్క శ్వాస నిలిస్తే
మరో పది శ్వాసలు వెలుగుతాయి !

ఈ ధైర్యవచానాలు
హితభోద కాదు సుమా
నిన్ను రక్షించుకోడానికి
నా కవితాక్షరాలు !

- పి.లక్ష్మణ్ రావ్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సహకార శాఖ
విజయనగరం
9441215989

07
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ‖

## పేరాబత్తుల విజయం తథ్యం

● మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

**రాజమహేంద్రవరం, మహానాడు:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఆయన్ను అధిక మెజార్టీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన, టీఎన్టీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు తదితరులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





## రైతులకు కేంద్రం శుభవార్త!

**న్యూఢిల్లీ:** దేశంలోని రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పీఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసు కున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమ కానున్నాయి. ఈ పథకం ద్వారా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి ఎన్‌పీసీఐ, ఆధార్‌తో అను సంధా నించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పీఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా మహిళ... మహిళా మోర్చా హర్షం

**విజయవాడ, మహానాడు:** మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న రేఖా గుప్తాని ఢిల్లీ ముఖ్యమంత్రి గా ఎన్నిక చేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా పక్షపాతి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని, భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుంది అనేందుకు ఇదొక నిదర్శనమని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ మొదటి మహిళ, గిరిజన ముద్దుబిడ్డ ద్రౌపది ముర్ము మహిళ, దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మహిళ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మహిళ... గతం కన్నా ఎక్కువ మంది మహిళలకు లోక్ సభ రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించడం, మోడీకి మహిళలపై ఉన్న గౌరవానికి తార్కాణం ఆమె పేర్కొన్నారు.



రాజానగరం మండలం, తొకాడలో గురువారం గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి పేరా బత్తుల రాజశేఖర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అభ్యర్థించారు.



## బీజేపీ నేతలపై కేసు కొట్టివేత

● నాంపల్లి కోర్టు తీర్పు

**హైదరాబాద్, మహానాడు:** బీజేపీ నేతలపై బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో పెట్టిన కేసును కోర్టు కొట్టి వేసింది. గతంలో బండి సంజయ్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకుల దూషణలకు బీజేపీ నేతలు నిరసన తెలిపారు. బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, దీపక్ రెడ్డి సహా పలువురి నేతలపై బీఆర్ఎస్ ఆరోపణలు తప్పని రుజువు అయ్యాయి. ప్రజాస్వామ్యయుతంగా ధర్నా చేస్తే కోర్టు కేసులతో కేసీఆర్ సర్కారు ఇబ్బందులకు గురిచేసిందని పలువురు బీజేపీ నేతలు వ్యాఖ్యానించారు. న్యాయ పోరాటంలో బీజేపీ విజయం సాధించిందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## పాలక మండలి నుంచి సభ్యుడు నరేష్‌ని తొలగించాలి

● టీటీడీ ఉద్యోగుల డిమాండ్

**తిరుపతి, మహానాడు:** తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందిపై పాలక మండలి సభ్యుడు నరేష్ ఇటీవల కాలంలో మహా ద్వారం ముందు దుర్భాషలాడటం పై తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగస్తుల ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. గురువారం పరిపాలన భవనం ముందు నిరసన తెలిపింది. పాలకమండలి సభ్యుడు నరేష్ ని వెంటనే పాలకమండలి నుంచి తొలగించాలని, టీటీడీ సిబ్బందికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకోవాలని లేని పక్షంలో నిరసనని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## ‘చేనేత’ సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● నేడు ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఎంవోయూ
● ఇక రెండు షో రూముల్లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాలు
● ఒప్పందంతో నేతన్నలకు ఎంతో మేలు
● మంత్రి సవిత ఆశాభావం

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పించే లక్ష్యంలో భాగంగా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్టు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత కార్మికులకు 365 రోజుల పాటు పని కల్పిస్తూ... వారు ఆర్థికంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవనం సాగిం చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత ఉత్పత్తుల అమ్మకాలకు మార్కెటింగ్ ను విస్తరించే పనిలో పడ్డామన్నారు. రాష్ట్రానికి ఆప్కోను తమిళినాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఎంవోయూ చేసుకోవాలని నిర్ణయించామన్నారు.

తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ, తన సమక్షంలో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆప్కో, కో ఆప్టెక్స్ ఎండీలు శుక్రవారం ఈ మేరకు ఒప్పందం చేసుకోనున్నట్టు



తెలిపారు. ఈ ఎంవోయూతో రెండు చేనేత ఏజెన్సీలు తమ ఉత్పత్తులను కలిపి విక్రయాలు చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. కో ఆప్టెక్స్‌కు చెందిన చేనేత వస్త్రాలైన డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్, డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తామన్నారు.

రాష్ట్రానికి చెందిన మంగళగిరి కాటన్, జారి చీరలు, రాజ మహేంద్రవరం కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీర వంటి చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ కు షోరూమ్ ల్లో విక్రయిస్తారన్నారు. ఈ ఎంవోయూతో చేనేత వస్త్రాల అమ్మకాలు గణనీయంగా పెరగనున్నాయని, ఏపీ చేనేత ఉత్పత్తులు కో ఆప్టెక్స్ తో కలిసి ప్రపంచ మార్కెట్ లోకి వెళ్లబోతున్నాయని మంత్రి వెల్లడించారు. ఆప్కో, కో ఆప్టెక్స్ చేనేత ఉత్పత్తులు ఒకే షోరూమ్ లో లభ్యం కావడంతో, వినియోగదారుడు తనకు కావాల్సిన, నచ్చిన వస్త్రాలను ఒకే దగ్గర కొనుగోలు చేసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు.

రాష్ట్రంలో చేనేత కార్మికులకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంలో కో ఆప్టెక్స్ తో చేసుకోబోయే ఎంవోయూ ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఎంవోయూలు చేసుకోనున్నట్టు మంత్రి వెల్లడించారు. తమ లక్ష్యం చేనేత కార్మికుల ఆర్థిక వృద్ధితో పాటు చేనేత రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపడమేనని స్పష్టంచేశారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.

## వెలవెలబోతున్న ‘వెలిగొండ’ను వైసీపీ జాతికి అంకితం చేసింది!

● ప్రాజెక్టు పూర్తికి రూ. 4 వేలు కోట్లు...
● రెండేళ్ళ సమయం అవసరం
● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, మహానాడు:** వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు రెండేళ్ళ సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. సచివాలయంలో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి మంచినీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహ నిర్బంధం చేసి పటిష్ఠమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని ఆయన విమర్శించారు.

శ్రీ శైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండో సొరంగం పనులను, ఫీడర్ కెనాల్ పనులను,

నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయలేదన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల



మేర రోడ్డును, సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు.

21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయించి, అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేసినట్టు గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్టు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే వెచ్చించారని రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

## ఇంటర్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు!

● మార్చి 1 నుండి 20 వరకు పరీక్షలు
● 1 నుండి 19 వరకూ ప్రథమ, 3నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు
● మార్చి 3 నుండి 15 వరకూ ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియేట్ పరీక్షలు
● సమయం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు...
● పరీక్షా కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన
● ఫిర్యాదులు స్వీకరణకు కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531
● జిల్లా కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు
● సమీక్షా సమావేశంలో సీఎస్ విజయానంద్

**అమరావతి, మహానాడు:**

వచ్చే నెల ఒకటోతేదీ నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియేట్ పరీక్షలు జరగన్నాయి. 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు, 3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనున్నాయి. 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 10 లక్షల 58 వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈ పరీక్షలకు మొత్తం 67వేల 952 మంది హాజరుకానున్నారు. ఈ పరీక్షల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని, ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఈ



పరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్, 36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించినట్టు తెలిపారు. అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు.

వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతలు, తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు, నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.

విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియేట్, ఏపీ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.

వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులేవీ అనుతించకూడదని స్పష్టం చేశారు. తగిన మంచినీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలను సీసీటీవీ కవరేజ్ తో అనుసంధానించి, చీఫ్ సూపరెంటెండెంట్ ఆ సీసీ కెమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్స కోసం 108 అంబులెన్సును కూడా అందు బాటులో ఉంచేలా చూడాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరెం టెండెంట్, డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్‌గా, కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలు, డీఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను గెలిపించాలి

● ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే కన్నా

**మాదల, మహానాడు:** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ జడ్పీ హైస్కూల్, గోళ్ళపాడు కేజీబీవీ స్కూల్, మాదల, ఇరుకుపాలెంలలో గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాని అఖండ మెజారిటీ తోటి గెలిపించాలి. సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి అత్యంత భారీ మెజారిటీని అందించే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఓటు వేసే విధానాన్ని ప్రతి ఒక్క ఓటరుకు అర్థమయ్యేలా వివరించాలి. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన కూటమి ప్రభుత్వం ఇది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తొలగించిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాల రూపకల్పన చేయబోతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు తాతా జయప్రకాశ్ నారాయణ, వేములుకొండ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.





కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ తో ఈ రోజు ఢిల్లీలో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ||

# ప్రజారోగ్య పరిరక్షణకు కేంద్రం పెద్ద పీట

- కేంద్ర ప్రభుత్వం చొరవపై వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం

**అమరావతి:** సంక్రమించని వ్యాధులైన మధుమేహం, రక్తపోటు మరియు నోటి , రొమ్ము , గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు 30 ఏళ్లు పైబడిన వారికి నూరు శాతం కవరేజీని నిర్ధారించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇంటెన్సిఫైడ్ స్పెషల్ ఎన్‌సిడి స్క్రీనింగ్ డ్రైవ్‌ను ప్రారంభించడం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు.



తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తామన్న విషయాన్ని కేంద్రప్రభుత్వం మరోసారి రుజువు చేసిందని ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన ట్వీట్‌లో మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు, ఎఎన్ఎంల ద్వారా ఇంటింటి సర్వే చేసే విధంగా చర్యలు చేపట్టి నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం అవసరమైన సామగ్రిని అన్ని కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

పారదర్శకత కోసం రియల్ టైమ్ పర్యవేక్షణ ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని మంత్రి తెలిపారు. కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు రోజువారీ సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎన్సిడి రహిత భారత్‌ను రూపొందించే దిశగా అడుగులు వేస్తోందని మంత్రి సత్యకుమార్ అభివర్ణించారు.



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి మద్దతుగా కాకినాడ మండలం తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రచారం చేశారు.



## రాజశేఖరం కుటుంబానికి జగన్ పరామర్శ

**పాలకొండ, మహానాడు:** అనారోగ్యంలో చికిత్స పొందుతూ మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు దివంగత పాలవలస రాజశేఖరం కుటుంబాన్ని వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ గురువారం పరామర్శించారు. మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నం నుంచి పాలకొండ



చేరుకున్న జగన్‌కు వైయస్సార్సీపీ నేతలు, ప్రజలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. రాజాం జంక్షన్, కోట దుర్గ జంక్షన్ గుడి, ఆర్టీసీ కాంప్లెక్ మీదుగా పాలవలస రాజశేఖరం ఇంటికి చేరుకున్న జగన్ దివంగత రాజశేఖరం చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజశేఖరం సతీమణి పాలవలస ఇందుమతి, కుమార్తె మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కుమారుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

- కొండపి ఎంజేపీ విద్యార్థిపై వేడి పాలు పడిన ఘటనపై తీవ్ర ఆగ్రహం
- గురుకులం కార్యదర్శితో ఫోన్లో మాట్లాడిన మంత్రి
- గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశం
- విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు గురుకుల కార్యదర్శి మాధవీలత వెల్లడి
- విద్యార్థి ఆరోగ్యంపై మంత్రి బాలవీరాంజనేయులతోనూ సవిత ఆరా!

**అమరావతి, మహానాడు:** కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో అయిదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగడానికి కిచెన్ రూమ్ కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్ పై ఉన్న వేడి పాలుతో ఉన్న గిన్నె దొర్లి మధుమోహన్ పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి



కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుని తల్లిదండ్రులకు సమాచార మందించారు.

### మంత్రి సవిత ఆగ్రహం

ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత...గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్‌లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్టు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుని ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

### మంత్రి వీరాంజనేయులతోనూ మాట్లాడిన సవిత

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డొక్కా బాలవీరాంజనేయులతోనూ మంత్రి సవిత మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే మంత్రి బాలవీరాంజనేయులు ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూల్లో జరిగిన ఘటనపై మంత్రి సవితకు మంత్రి బాలవీరాంజనేయులు సమాచారమందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

# వైసీపీ నేతలకు బుర్రల్లేవ్...

## ప్రజా పాలనలో జగన్ స్వేచ్ఛగా తిరుగుతున్నారు!

- అధికారంలో ఉండగా జగన్ రాజ్యాంగ వ్యతిరేక పాలన
- సీఎం చంద్రబాబు ప్రజాస్వామ్యవాది
- అందుకే రాష్ట్రంలో ప్రజా పాలన... అందరికీ స్వేచ్ఛ
- అరాచక వాది జైల్లో ఉంటే పరామర్శలా?
- ఇకపై జగన్ నిబంధనలు అతిక్రమిస్తే... చట్టం కింద నలిగిపోక తప్పదు
- జగన్ తప్పుడు పనులకు పోలీసులు సెక్యూరిటీ ఇస్తారా?
- మాజీ సీఎంకు జడ్ ప్లస్ కేటగిరి ఎలా ఇస్తారు?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శ

**మంగళగిరి, మహానాడు:** చంద్రబాబుది ప్రజాస్వామ్య పాలన.. జగన్ ది అప్రజాస్వామ్య పాలన అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. ప్రజా పరిపాలన సాగుతుంది కాబట్టే చంద్రబాబు దయతో జగన్ రెడ్డి రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నారని.. అయితే, వైసీపీ నేతలు బుర్ర లేకుండా మాట్లాడుతున్నారని.. తప్పు చేయడానికి వెళుతూ సెక్యూరిటీ అడగటం ఏంటని మండిపడ్డారు. సెక్యూరిటీ లేదంటూ జగన్ ఆయన తాబేదారులు అంబటి, బొత్సలు మాట్లాడుతున్నారంటే గడిచిన ఐదేళ్లు సీఎంగా పని చేసింది జగనేనా అనే అనుమానం కలుగుతోందన్నారు.

మాజీ ముఖ్యమంత్రికి జడ్ ప్లస్ కేటగరి భద్రతను అడగటంతోనే వారి బుర్రల్లో గుజ్జు లేదని అర్థమైందన్నారు. గడిచిన ఐదేళ్లు అరాచకం,



అప్రజాస్వామికం, రాక్షస పాలనను నడిపి ప్రజలు హింసించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు స్వేచ్ఛగా బయట తిరగడమే కాకుండా ఆ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. నాడు చంద్రబాబు నాయుడు విశాఖ వెళ్ళనీయకుండా హౌస్ అరెస్ట్ చేసి ఆయన ఇంటి గేట్లకు తాడు కట్టిన అప్రజాస్వామిక పాలన జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబును తిరుపతి ఎయిర్ పోర్టులో నేలమీద కూర్చోబెట్టిన దుష్టపాలన వైసీపీ కాదా అని నిలదీశారు. జగన్ పాలన అంతా రాజ్యంగ వ్యతిరేకమే అన్నారు. నేడు వైసీపీ నేతల లాంటి దుష్టపాలన లేదన్నారు. ప్రజా పాలన నడుస్తోందని రామయ్య తెలిపారు.

# ముంబయిలో మంత్రి నారాయణ బృందం పర్యటన

- అక్కడి అభివృద్ధి ప్రణాళికలు పరిశీలన

**అమరావతి, మహానాడు:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగర అభివృద్ధి లో అనుసరిస్తున్న విధానాలను ఏపీలో కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది.. అక్కడి అధికారులు తీసుకుంటున్న ప్రణాళికలపై చర్చించేందుకు మంత్రి నారాయణ బృందం ముంబయి లో పర్యటించింది. గురువారం ఉదయం ముంబయి లో ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,ఇతర అధికారులు సమావేశమయ్యారు. ప్లానింగ్ డైరెక్టర్ శంకర్ దేశ్ పాండే మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహా నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడంలో ఆ అథారిటీ కీలక పాత్ర వహిస్తోంది.

ముంబయి లో రోడ్లు,మెట్రో రైలు,హౌసింగ్ ప్రాజెక్టులను కూడా అథారిటీ చేపడుతుంది...పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా రోడ్ల అభివృద్ధి, మెట్రో రైలు ప్రాజెక్టు ప్లానింగ్, రవాణా ప్రణాళికలు, ఇళ్ల నిర్మాణం ప్రణాళికాబద్ధంగా ఎలా చేపడుతుందని అంశాలను ముంబయి అధికారులు మంత్రి నారాయణ కు వివరించారు.

ముంబయి మహానగరంలో విదేశీ పెట్టుబడుల సహకారంతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అక్కడి అధికారులు వివరించారు. అలాగే భూములను అభివృద్ధి చేయడం ద్వారా నిధులను సమీకరిస్తున్న విధానాన్ని కూడా వివరించారు. ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం నిధుల సమీకరణ ఏవిధంగా చేస్తున్నారనే అంశాలను కూడా వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ లో అమరావతి తో పాటు ఇతర నగరాలు, పట్టణాల అభివృద్ధిలో కొన్ని



అంశాల్లో ముంబయి తరహా ప్రణాళికలను అమలు చేసే ఆలోచనలో ఉన్నారు. సీఎం చంద్రబాబు తో చర్చించిన తర్వాత ఆయా అంశాలపై ఒక నిర్ణయానికి రానున్నారు.

# అన్నదాత అభ్యున్నతే కూటమి లక్ష్యం

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**పడుగుపాడు, మహానాడు:** కోవూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు కళ్లాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంతో పాటు పాటూరు, చెర్లోపాళెం, వేగూరు, పోతిరెడ్డి పాళెం గ్రామాలలోని "మల్టిపర్పస్" గొడౌన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పడుగుపాడులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యవర్తుల లేకుండా ప్రభుత్వం కల్పించిన కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో సహాయపడే సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా రైతులను కోరారు.

తక్కువ వడ్డీకి రుణాలు, నాణ్యత గల విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు.

"అగ్రి అవుట్ లెట్" ద్వారా రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు రాయితీ ధరలపై అందివ్వడంతో పాటు బియ్యం విక్రయాలు చేయడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్నదాతల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 43 వేల 402 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గురప్ప, పెన్నా డెల్టా



ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు మండల టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహా కుంభమేళ సందర్భంగా ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించారు.



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.



తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణం సాకేత్ నగర్ లోని గౌలికర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల, బాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలను ఈరోజు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



పెనుగొండ పట్టణం భోగసముద్రం చెరువు దగ్గర బి జె వి పి ఎస్ ఆధ్వర్యంలో. ఈనెల 25 మరియు 26వ తేదీలలో మహాశివరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్బంగా ఏపీ త్రయం జడ్పీ హైస్కూల్ లోని పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ||




కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ ఉండి నియోజకవర్గంలో విద్యావంతులతో సమావేశం నిర్వహించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు.

## కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు,

# ఫార్ములా ఈ రేస్ కేసులేమైనయ్?

మొదటి పేజీ తరువాయి..

యూపీఏ హయాంతో పోలిస్తే 20 రెట్లు ఎక్కువ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అభివృద్ధి కోసం ఈ ఏడాది బడ్జెట్ లో తెలంగాణకు 2 వేల 500 కోట్ల మేరకు రుణాలివ్వబోతున్నం.

తెలంగాణలో రోడ్లు, రైళ్లు, విమానయాన రంగాల అభివృద్ధి కోసం 28 వేల 302 కోట్లు కేటాయించినం. ఇందులో జాతీయ రహదారుల విస్తరణ కోసం 15 వేల,640 కోట్లు కేటాయిం చినం. తెలంగాణలోని విద్యుత్, ఇంధన, నీటిపారుదల రంగాల అభివృద్ధి కోసం 10 వేల 285 కోట్లు కేటాయించినం.

తెలంగాణలోని గ్రామాల, పట్టణాల అభివృద్ధి కోసం ఈ ఏడాది మొత్తం 6 వేల 320 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా ఇండ్ల నిర్మాణం కోసం 2 వేల 120 కోట్లు కేటాయించినం. తెలంగాణలో వ్యవసాయం, సహకార, పశుసంవర్ధక శాఖల ద్వారా రైతులకు మేలు చేసేం దుకు 5 వేల 920 కోట్లు ఖర్చు చేయబోతున్నం. తెలంగాణలోని ఆరోగ్యం, పారిశుధ్య రంగాల కోసం ఈ ఏడాది మొత్తం 5వేల 790 కోట్లు కేటాయించినం. విద్యా, క్రీడా రంగాల అభివృద్ధి కోసం ఈ ఏడాది 4 వేల 930 కోట్లు ఖర్చు చేయబోతున్నం. %మీావీజు% పథకాలు, రుణ సబ్సిడీల కోసం 2 వేల 150 కోట్లు కేటాయించినం. అట్లాగే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్ కోసం 880 కోట్లు కేటాయించినం. రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ రంగాల అభివృద్ధి కోసం 3 వేల 560 కోట్లు ఖర్చు చేయబోతున్నం.

హోం, జాతీయ విపత్తు నిర్వహణ, రక్షణ కార్యక్రమాల అమలుకు 3 వేల 290 కోట్లు కేటాయించినం. కేంద్ర సంక్షేమ పథకాలకు సంబంధించి నేరుగా (%ణదీ%) లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేసేందుకు 5 వేల 420 కోట్లు కేటాయించినం. తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధి కోసం 1210 కోట్లు,అటవీ, పర్యావరణ శాఖలకు 980 కోట్లు ఖర్చు చేయబోతున్నం. బడ్జెట్ లో ఉద్యోగులకు 12 లక్షల 75 వేల వరకు ట్యాక్స్ కట్టే పనిలేకుండా మినహాయింపు ఇచ్చినం. ఒక్కో రైతుకు 5 లక్షల రూపాయల వరకు క్రెడిట్ కార్డులు ఇవ్వబోతున్నం.

తెలంగాణ సహా దేశంలోని యువతకు ఉపాధిని పెంచేందుకు %మీావీజు% క్రెడిట్ బూస్ట్ కింద 1 లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నం. చిన్న వ్యాపారులకు 5 లక్షల రూపాయల వరకు కస్టమ్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినం. స్టార్టప్ లను ప్రోత్సహించడానికి ఈసారి ఏకంగా 10 వేల కోట్ల రూపాయలతో ఫండ్ ను ఏర్పాటు చేస్తున్నం. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద కోటి మంది గిగ్ కార్మికులకు ఆరోగ్య సంరక్షణ కవరేజ్ అందించబోతున్నం. తొలిసారిగా వ్యాపారాన్ని, పరిశ్రమలను ప్రారంభించబోయే 5 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయల చొప్పున టర్మ్ రుణాలందించబోతున్నం.

దేశానికి సంబందించిన బడ్జెట్ లో ఒక రాష్ట్రం పేరు లేనంత మాత్రాన ఆ రాష్ట్రానికి నిధులివ్వలేదని సరికాదు. కృష్ణా జలాలు వాటాలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్. ఎస్సెల్బీసీ ప్రాజెక్టు కట్టకుండా జాప్యం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని వేలెత్తి చూపింది మేమే.

బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారు...ఇగ ఆ పార్టీ యాడుంది? బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసులేమైనయ్? ఢిల్లీకి పోయి కాంప్రమైజ్ అయిన మాట నిజం కాదా? మాపై కేసులు పెట్టొద్దు...కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారు.

భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. ఒక వ్యక్తిని ప్రాణం తీయడమంటే అంతకంటే దుర్మార్గం ఇంకోటి లేదు. హతుడి భార్య చేస్తున్న ఆరోపణలపై లోతైన విచారణ జరపాలి. ఎంక్వైరీ కాకముందే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అందులో 10 శాతం ముస్లింలకు కేటాయిస్తే ఏం న్యాయం చేసినట్లు? దీనిపై సీఎం క్లారిటీ ఇవ్వాలి. కుల గుణన తప్పుల తడక... జనాభా లెక్కలే తప్పు. 3.95 కోట్ల ఆధార్ కార్డులుంటే... జనాభా 3.7 కోట్లు ఎట్లా ఉంటారు? 6 గ్యారంటీలే ప్రధానాస్త్రాలుగా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు మేం పూర్తిగా వ్యతిరేకం. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే అసంతృప్తితో ఉన్నారు. వాళ్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారు.




జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 ‖

## ఆ కథలే కావాలంటున్న వెంకీమామ



ఇన్నేళ్ల కెరీర్ లో 'సంక్రాంతికి వస్తున్నాం' హైయెస్ట్ కలెక్షన్స్ రాబట్టాడు విక్టరీ వెంకటేష్. ఈమధ్య చాలా సినిమాలు పోస్టర్స్‌లో బ్లాక్ బస్టర్ వేసుకుంటున్నా కూడా నిజమైన వసూళ్లు వేరేలా ఉంటున్నాయి. కానీ సంక్రాంతికి వస్తున్నాం మాత్రం నికార్సైన హిట్ సినిమాగా చెబుతున్నారు. ఇక ఈ హిట్ ఇచ్చిన కిక్ తో వెంకటేష్ తన ప్లానింగ్ అంతా మార్చేసినట్టు తెలుస్తుంది. లాస్ట్ ఇయర్ సంక్రాంతికి సైంధవ్ అంటూ ఒక కొత్త కథ యాక్షన్ మూవీతో వచ్చిన వెంకటేష్ కెరీర్ లో డిజాస్టర్ రిజల్ట్ మరోసారి చవిచూశాడు. ఐతే అనిల్ తో చేసిన సంక్రాంతికి వస్తున్నాం డబుల్ బ్లాక్ బస్టర్ అయ్యి 300 కోట్లు వసూళ్లు రాబట్టడంతో ఇక మీదట అన్నీ కూడా ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ సినిమాలే చేయాలని ఫిక్స్ అయ్యాడట వెంకటేష్. వెంకీ మామ ఈ నిర్ణయం తీసుకోవడం దగ్గుబాటి ఫ్యాన్స్ కే కాదు తెలుగు ఆడియన్స్‌కి కూడా సూపర్ జోష్ ఇస్తుంది. కొంతమంది కొన్ని సినిమాలు చేస్తే చూసేందుకు చాలా బాగుంటుంది. అలాంటి సినిమాలు వారికి మాత్రమే అన్నట్టుగా ఉంటాయి. వెంకటేష్ కూడా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఎమోషనల్ మూవీస్ తోనే అలరిస్తాడు. ఈ విషయం మళ్లీ ప్రూవ్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత వెంకటేష్ చేసే సినిమా కూడా ఫ్యామిలీ మొత్తం చూసే సినిమాగా ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం ఇద్దరు దర్శకులు చర్చల దశలో ఉన్నారు. వారిలో ఎవరు ఫైనల్ అన్నది త్వరలో తెలుస్తుంది. అంతేకాదు ప్రతి సంక్రాంతికి ఒక ఎంటర్‌టైనర్ సినిమాతో రావాలని ప్లాన్ చేస్తున్నాడట వెంకీ మామ.

## రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌లో 'ఎన్టీఆర్ నీల్'



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కె.జి.యఫ్ సిరీస్, సలార్ వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ సాధించిన సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మాస్ హీరోతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ నీల్ పేరుతో గత ఏడాదిలో పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇద్దరు మాస్ ఇమేజ్ ఉన్న స్టార్స్ కాంబోలో రాబోతున్న ఈ మూవీ కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ గురువారం నుంచి రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. అందరూ ఆశ్చర్య పోయేలా 3వేల మంది జూనియర్ ఆర్టిస్టులతో భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరణతో షూటింగ్ మొదలైంది. ఎన్టీఆర్ వచ్చే షెడ్యూల్ నుంచి షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు.

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందోనని అందరి కళ్లు ఇప్పుడు ఈ సినిమాపైనే ఉన్నాయి. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ భారీ పాన్ ఇండియా చిత్రం జనవరి 9, 2026లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది. ముందుగానే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయటంతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు సైతం సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఎదురు చూడసాగారు. ఆ సమయం రానే వచ్చేసింది. రానున్న సంక్రాంతి థియేటర్స్‌కు ఈ చిత్రం సరికొత్త పండుగను తీసుకొస్తుందనటంలో సందేహం లేదు. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ అంటే బ్లాక్ బస్టర్ చిత్రాలకు కేరాఫ్.. ఆయన ఇప్పుడు ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తోన్న చిత్రాన్ని సరికొత్త మాస్ విజన్‌తో ఆవిష్కరించనున్నారు. ఇప్పటి వరకు తారక్‌ను చూడనటువంటి మాస్ అవతార్‌లో ప్రెజెంట్ చేయనున్నారు. దీంతో వీరిద్దరి క్రేజీ కాంబినేషన్ సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు. ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మాణంలో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు.



## 'శివంగి' స్టన్నింగ్ ఫస్ట్ లుక్

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ని అనిల్ రావిపూడి లాంఛ్ చేశారు. ఈ సినిమా ఎంత పవర్ ఫుల్, సెన్సేషనల్ కథతో వుండబోతోందో ఫస్ట్ లుక్ చూస్తే అర్ధమౌతోంది.


నల్లలుంగీ, చొక్కాతో కాళ్ళపై కళ్ళు వేసుకొని సోఫాలో డైనమిక్ గా కూర్చున్న ఆనంది లుక్ స్టన్నింగ్ వుంది. విమెన్ సెంట్రిక్ సినిమాలలో శివంగి గ్రౌండ్ బ్రేకింగ్ కథ స్క్రీన్ ప్లే తో వుండబోతోంది. ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి ఎ.హెచ్. కాషిఫ్ – ఎబినేజర్ పాల్ మ్యూజిక్ అందిస్తున్నారు. భరణి కె ధరన్ డివోపీ గా వర్క్ చేస్తున్నారు. రఘు కులకర్ణి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మార్చి 7న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలియజేశారు.

## రా రాజా రిలీజ్ డేట్ పోస్టర్



శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ్ వీక్షించి అభినందించారు. అనంతరం రిలీజ్ డేట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ.. 'రా రాజా మూవీ టైటిల్‌ను గమనిస్తే ఏదో ప్రేమ కథలా అనిపిస్తుంది. కానీ ఈ చిత్రంలో ఓ మొహం కూడా కనిపించదు. అసలు మొహాలు చూపించకుండా సినిమా తీసి దర్శకుడు శివ ప్రసాద్ ధైర్యం చేశాడు. డ్యూయెల్ అని స్పీల్ బర్గ్ తీసిన చిత్రంలోనూ మొహం కనిపించదు. అలానే ఈ చిత్రంలోనూ మొహాలు కనిపించవని అంటున్నారు. ఇది చాలా పెద్ద ప్రయోగం. ఇది కనుక సక్సెస్ అయితే ఇండస్ట్రీ మొత్తం మారిపోతుంది. అసలు హీరోలు, స్టార్లతో పని లేకుండా అద్భుతమైన చిత్రాలు, ప్రయోగాలు చేయొచ్చని అంతా ముందుకు వస్తారు. హీరో హీరోయిన్ల కోసం సినిమాలకు వస్తుంటారు. కానీ ఇందులో మొహాలు కూడా కనిపించవు. కథే ముందుకు వెళు‌తుంటుంది. ఇది అద్భుతమైన ఐడియా. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

## డాకుమహారాజ్‌లో ఊర్వశిసీన్స్ మిస్సింగ్..?



బాలకృష్ణ నటించిన తాజా చిత్రం డాకు మహారాజ్. ఈ చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఓటీటీలో హల్‌చల్‌చేయడానికి ఈ చిత్రం సిద్ధమయిపోయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లో ఫిబ్రవరి 21వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. దీంతో నెట్ ఫ్లిక్స్.. ఇటీవల పోస్టర్ ను రిలీజ్ చేసింది. ఆ పోస్టర్‌లో ఊర్వశి పిక్ కనిపించలేదు. దీంతో పిక్ పోస్ట్ చేశారు. మరి ఇప్పుడు చూస్తే ఏఖంగా సినిమాలో ఆమె నటించిన సీన్స్‌ను కూడా తొలగించినట్లు ప్రచారం జరుగుతోంది. దీనికి ఊర్వశి వివాదాస్పద వ్యాఖ్యలే కారణంగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే డాకు మహారాజ్ లో కీలక పాత్ర పోషించి స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన ఆమె.. ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొంది. మూవీపై బజ్ క్రియేట్ అవ్వడంలో తన వంతు పాత్ర పోషించింది. అదే సమయంలో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఓ ఈవెంట్ లో సైఫ్ అలీఖాన్ దాడిపై పై స్పందించాల్సిందిగా మీడియా కోరింది. డాకు మహారాజ్ సక్సెస్ కావడంతో తన తండ్రి రోలెక్స్ వాచ్ బహుమతిగా ఇచ్చారని చెప్పింది. అమ్మ వజ్రపు ఉంగరం గిఫ్ట్‌గా ఇచ్చిందని తెలిపింది. కానీ, వాటిని బహిరంగంగా ధరించి బయటకు వెళ్లే పరిస్థితి లేదని.. ఎందుకుంటే ఎవరైనా మనపై అలా దాడి చేస్తారనే భయం ఉంటుందని వ్యాఖ్యానించింది. దీంతో అప్పుడు ఫుల్ గా ట్రోల్స్ వచ్చాయి. ఆ తర్వాత తాను అలా అన్నందుకు సిగ్గుపడుతున్నానని, తనను క్షమించమని కోరింది. సైఫ్ పై దాడి దురదృష్టకరమని చెప్పింది. ఇక నెట్ ఫ్లిక్స్.. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని సీన్స్ ను నెట్ ఫ్లిక్స్ తొలగించిందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇందులో నిజమెంతో తెలియదు.



## థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ట్రైలర్ 'శబ్దం'

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు వుంటుంది డాక్టర్' అనే వాయిస్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్టిపడేసింది. ట్రైలర్ ఆడియో హాలోజినేషన్ కాన్సెప్ట్ తో ఆడియన్స్ కి సరికొత్త అనుభూతిని ఇచ్చింది. మేకర్స్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ ని చాలా డిఫరెంట్ ప్రజెంట్ చేశారు. ట్రైలర్ సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ని ఇచ్చింది. ఆది పినిశెట్టి పారానార్మల్ ఇన్వెస్టి గేటర్ క్యారెక్టర్ లో తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. లక్ష్మీ మీనన్ క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. అరుణ్ బత్మనాభన్ అందించిన విజువల్స్ సినిమాలో లీనమయ్యేలా చేశాయి. ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్ ని మరింతగా పెంచుతుంది. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ షార్ప్ గా వుంది. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. 'శబ్దం' ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. టెర్రిఫిక్ ప్రిమైజ్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్, హంటింగ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి.




## "నిశ్శబ్ద" టైటిల్ లాంచ్

హారర్ జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి షూటింగ్ పూర్తయ్యి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కథానుగుణంగా ఎక్కువ భాగం రాత్రి సమయంలో చిత్రీకరించడంతో సినిమా చాలా ఇంటెన్స్‌గా, రియలిస్టిక్‌గా ఉంటుందని టీమ్ పేర్కొంది. సినిమా గురించి మాట్లాడిన చిత్రబృందం –"ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. కథ, టేకింగ్‌లో ఓ ప్రత్యేకత ఉంటుంది. ఫైనల్ అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చింది" అని పేర్కొంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144